

2లో

## అధికారుల మధ్య కొరవడిన
# సమన్వయం

చిన్న నిర్లక్ష్యానికి నగరమంతా జలమయం...

100కోట్ల బెన్నెల్ నిర్మాణం వృధా...

కొత్త కలెక్టర్, కమీషనర్‌కు నగరంపై పట్టు లేకపోవడమేనా?

ఇరిగేషన్, మున్సిపాలిటీ నిరక్ష్యం....

24గంటలు జలదిగ్బందం...




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 31 అక్టోబర్ 2025 16 పేజీలు




# వర్ష బీభత్సం..

2 లో

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త. హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ (గురువారం) 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

**హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు**

**భీమదేవరపల్లి మండలంలో అత్యధిక వర్షపాతం.. నగరంలో 15 కాలనీల్లో తీవ్ర వరద ప్రభావం.. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి**

## వరద భాధితులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి



2లో

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు

తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

తుఫాన్ సహాయక చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త : మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుల, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకించారు.

## ఇబ్బందులు పడకుండా
# తక్షణ చర్యలు..



2లో

వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్

సుబేదారి, ప్రభాతవార్త : భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు.

## వాన దెబ్బకు..
# రైతన్న కన్నీటి పాలు

వేల ఎకరాల పంట నీళ్ల పాలు

రాకపోకలు బంద్.. ఒక వ్యక్తి మృతి..

భార్యాభర్తలు గల్లంతు

భీమదేవరపల్లి ప్రభాతవార్త: వాన దెబ్బకు చేతికందిన పంట నీటి పాలు కావడంతో రైతన్న కన్నీటి పర్వం తమయ్యారు. భీమిదేవరపల్లి మండలంలో 41 సెంటీమీటర్ల వర్షపాతం తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు వర్షపాతంగా నమోదయింది. మెంతా తుఫాన్ దెబ్బకు మండలంలో రైతన్నకు తీవ్ర నష్టం జరిగి ఆగమయ్యారు. బుధవారం రోజున తీవ్ర వర్షం కురవడంతో మండల పరిధిలోని 7000 ఎకరాల పైన వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది.



2లో

# ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు

**వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్ తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**సుబేదారి, ప్రభాతవార్త :** భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డీఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడనుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డీఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షి ం చారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమ కొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్ష బీభత్సం..

**హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు**

**భీమదేవరపల్లి మండలంలో అత్యధిక వర్షపాతం**

**నగరంలో 15 కాలనీల్లో తీవ్ర వరద ప్రభావం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి**

**హనుమకొండ బ్యూరో.అక్టోబర్ 30.ప్రభాత వార్త.** హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ (గురువారం) 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలో 15 కాలనీలు గోకుల్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ కుంట, హనుమకొండ చౌరస్తా, ఎన్జీవోస్ కాలనీ రోడ్, భగత్ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ, జవహర్ కాలనీ, భీమారం మెయిన్ రోడ్, కాపు వాడ, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, తిరుమల్ నగర్ లు వరద నీటి ముంపునకు గురైనట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వే లలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. ఇందులో నడికూడ మండలం కంఠాత్మకూర్, ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జీలుగుల రోడ్డులో శివాలయం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బతిన్నట్లు వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం

వంగర గ్రామ పరిధిలోని చెన్నబోయిన కుంట కు అప్రాన్ వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఐనవోలు మండలం కొండపర్తి లో ఒకరు, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఒకరు మరణించారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో రెండు గేదెలు, మూడు ఆవులు, వేలేరు మండలంలో ఎద్దు, ధర్మసాగర్ మండలంలో రెండు గేదెలు, ఆరు ఆవులు మృతి చెందాయని తెలిపారు. అలాగే జిల్లాలో 10 ఇండ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముంపు ప్రభావం ఉన్న కాలనీల నుండి 896 మంది ని ఖాళీ చేయించి 12 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇందులో కాజీపేట ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు. గుండ్ల సింగారంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో వందమంది, వనమాల కనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదుగురికి, ప్రగతి నగర్ లోని ఐడియల్ స్కూల్ లో 60 మంది , బంధం చెరువు దగ్గర ఉన్న భవిష్య నిధి కార్యాలయంలో 60 మంది, సి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కు చెందిన 470 మంది విద్యార్థినిలను హసన్పర్తి లోని రెండు కేంద్రాలు, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుమల కాలనీకి చెందిన 17 మంది, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన 18 మంది, కాపు వాడ కు సంబంధించిన పదిమందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలోని 12రోడ్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 21 రోడ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి పంట 33348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరద సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డీఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.

## వరద భాధితులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**

**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

**తుఫాన్ సహాయక చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**వరంగల్ బ్యూరో ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకించారు. కలెక్టరేట్!! నుండి

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణిలు, ఎన్.డి.ఆర్.ఎఫ్.టి సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ వీసీలో సీఎం మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. వరి కోతల కాలం అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు .ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని.. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించు కోవాలన్నారు. వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలనిప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వాన దెబ్బకు.... రైతన్న కన్నీటి పాలు

**వేల ఎకరాల పంట నీళ్ల పాలు**

**రాకపోకలు బంద్.. ఒక వ్యక్తి మృతి.. భార్యాభర్తలు గల్లంతు**

**భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:** వాన దెబ్బకు చేతికందిన పంట నీటి పాలు కావడంతో రైతన్న కన్నీటి పర్వంతమయ్యారు. భీమదేవరపల్లి మండలంలో 41 సెంటీమీటర్ల వర్షపాతం తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు వర్షపాతంగా నమోదయింది. మొంతా తుఫాన్ దెబ్బకు మండలంలో రైతన్నకు తీవ్ర నష్టం జరిగి ఆగమయ్యారు. బుధవారం రోజున తీవ్ర వర్షం కురవడంతో మండల పరిధిలోని 7000 ఎకరాల పైన వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయం కలిగిన కొత్తకొండ గ్రామ షుగర్ లోని మల్లారం వెళ్లే రహదారికి తీవ్ర గండిపడి రాకపోకలు బంధై రైతన్నకు తీవ్ర నష్టం కలిగింది. రోడ్లన్నీ గండి పడడంతో నిత్యవసర అత్యవసర వైద్య సేవలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అధికారులు చొరవ తీసుకొని త్వరతగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**తుఫాను దెబ్బకు రైతన్నకు తీవ్ర నష్టం:**

గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, ముస్తఫా పూర్, కొత్తకొండ, రోడ్లు గండి పడడంతో వరి పొలాల్లో నీటి వరద ఉధృతమై ఇసుక మేట్రలు వెలసి పంట నీటిపాలైంది. గట్ల నర్సింగాపూర్ ప్రధాన రహదారి నుండి గ్రామం లోకి వెళ్లే దారిలో రోడ్డు గండిపడి తీవ్ర నష్టం వాటిల్లి రైతన్న పంటను నీటిపాలు చేసింది. 4000 ఎకరాల్లో మొక్కజొన్న పంట, 3000 ఎకరాల్లో పత్తి పంట నీటిపాలై రైతన్నను తీవ్ర నష్టానికి నెట్టివేసింది.

**పలు ప్రమాదాలు ఒకరు మృతి:**

కొత్త పల్లి గ్రామంలో బుధవారం రోజు అర్ధరాత్రి విధుల్లోకి తిరిగి అర్ధరాత్రి స్వగ్రామానికివస్తుండగా వరద నీటిలో పడి మృతి చెందాడు. భీమదేవరపల్లి వాస్తవ్యులైన దంపతులు అక్కన్నపేట మండలం నుండి ద్విచక్ర వాహనంపైతిరిగి వస్తుండగా ఉద్రిక్త వరదలో కొట్టుకొని పోయి గల్లంతయ్యారు.

## అధికారుల మధ్య కొరవడిన సమన్వయం

**చిన్న నిర్లక్ష్యానికి నగరమంతా జలమయం...**

**100కోట్ల టెన్నెల్ నిర్మాణం వృధా...**

**కొత్త కలెక్టర్, కమీషనర్‌కు నగరంపై పట్టు లేకపోవడమేనా?**

**ఇరిగేషన్, మున్సిపాలిటీ నిర్లక్ష్యం....**

**24గంటలు జలదిగ్భందం...**

**హన్మకొండ బ్యూరో..అక్టోబర్ 30(ప్రభాత వార్త).** అధికారుల మధ్య కొరవడిన సమన్వయ తో నగరమంతా, స్థానిక ప్రజలు జల దిగ్గం లో చిక్కుకున్నారు.చిన్న నిర్లక్షనికి నగరమంతా జల మయం అయింది.100కోట్ల టెన్నెల్ నిర్మాణం వృధా చేసారు అని నగర వాసులు గగ్గోలు పేడుతున్నారు.కొత్త కలెక్టర్, కమీషనర్ కు నగరం పై పట్టు లేకపోవడమేనా? అని నగర ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఇరిగేషన్, మున్సిపాలిటీ నిర్లక్ష్యం మూల్యం అధికారులు అంచనా వేయని ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం. 24గంటలు నగరం మొత్తం నీట మునిగింది..హన్మకొండ గోపాలపురం చెరువు నుండి వచ్చే వరద నీరు తరలించేందుకు ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ టెన్నెల్ 100 కోట్లతో ఏర్పాటు చేసారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో అప్పటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ 100 కోట్లతో అండర్ గ్రౌడ్ టెన్నెల్ ఏర్పాటు చేసారు. అప్పటి నుండి గత 4సంవత్సరాలు వర్షాకాలం లో ఎంత భారీ వర్షం నమోదు అయినా వరద ముంపు ఉండేది కాదు.బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణం తో అమరావతి నగర్, గోపాలపురం, నాయింనగర్ ప్రాంతం తో ఇతర ప్రాంతాలు మొత్తం జల మయం అయ్యాయి. ఇదంతా ఏంటని కాలనీ వాసులు చర్చ చేయగా అసలు విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గురువారం ఉదయం నుండి వీదుల్లోకి నీరు చేరి ఎవరు ఇంటినుండి బయటికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. అస్సలు ఏంటని అధికారులను నీలాదీస్తే టర్నెల్ లో దట్టు మూసి ఉండడమే కారణం అని తెలిసింది.తుఫాన్ ఉందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించారు. అయినా స్థానిక ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహించడం విడ్డురం.వారి నిర్లక్షనికి జనం ఇబ్బంది పడడమే కాకుండా ఆస్తి నష్టం సైతం జరిగింది. కోసమేరువు గురువారం రాత్రి వరద వృధిక్రత తగ్గక టెన్నెల్ గేట్లు తీశారు.

# వరదలో చిక్కుకున్న వృద్ధుడిని కాపాడిన హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

### శభాష్ పోలీస్ అంటూ జేజేలు పలికిన హనుమకొండ నగర ప్రజలు

*అక్టోబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*
హనుమకొండలో తుఫాను తాకిడికి గురై నీట మునిగిన హనుమకొండలోని వివిధ ప్రాంతాలలో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తన రెస్క్యూ టీం సభ్యులతో బుధవారం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నీట మునిగిన ప్రాంతాలలో పర్యటించి నీట మునిగిన అనేక మంది ప్రజలను మైదాన ప్రాంతాలకు తరలించారు. బుధవారం రాయపుర ఏరియా లో నీటిలో చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న 60



సంవత్సరాలు పైబడిన వృద్ధుడిని ఎంజీఎం హాస్పిటల్ కు ఎమర్జెన్సీ అంబులెన్స్ ద్వారా చేర్చి వృద్ధుడి ప్రాణాలను కాపాడారు. సమయానికి హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ మరియు రెస్క్యూ టీం ఆ ప్రాంతానికి రావడంతో ఆ వృద్ధుడిని కాపాడగలిగారు. సిటీలోని నీటిలో మునిగిన అనేక ప్రాంతాల లో తన టీం తో పర్యటించి అనేకమందిని కలెక్టర్ ఏర్పాటుచేసిన ఆశ్రమాలకు వారిని చేర్చారు. అంతేకాక ములుగు రోడ్డు లోని నీట మునిగిన గాయత్రి కాలేజీలో ఉన్న మహిళ విద్యార్థులను ఎస్డిఆర్ఎఫ్



సహాయంతో హనుమకొండ ఎస్సై సతీష్ సురక్షి తంగా బయటకు తీసుకువచ్చి మైదాన ప్రాంతానికి చేర్చారు. ప్రత్యేకంగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ నాయకత్వంలో భారీ వర్షం సైతం లెక్కచేయకుండా నీటిలో చిక్కుకున్న అనేకమందిని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్సైలు పరశురాం, సతీష్, కిషోర్ మరియు స్టేషన్ సిబ్బంది తుఫాన్ తాకిడికి నీటిలో చిక్కుకున్న ప్రజలను హనుమకొండ కలెక్టర్ ఏర్పాటుచేసిన వివిధ ప్రాంతాలకు తరలించి శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. నీటిలో చిక్కుకున్న తమ ప్రాణాలను కాపాడిన పోలీసులను ఈ సందర్భంగా నగర ప్రజలు హన్మకొండ పోలీస్ సిబ్బందికి శభాష్ పోలీస్ అంటూ జేజేలు పలికారు.

# చలో హైదరాబాద్ దళిత ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

*పరకాల అక్టోబర్ 27 (ప్రభాత వార్త)*
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పైన అడ్వకేట్ రాకేష్ కిషోర్ కాలి బూటు వేయడం తగదని నిరసిస్తూ నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఒక ప్రకటనలో కోరారు. సుప్రీం కోర్టు ప్రధాన మూర్తి బి ఆర్ గవాయి మీద అడ్వాకేట్ రాకేష్ కిషోర్ బూటుతో దాడి చేయడం రాజ్యాంగం దాడి చేయడమేమన్నారు. స్వతంత్రం వచ్చి 80 యేండ్లు కావొస్తున్న దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని... దళితులు ఏ వ్యవస్థలో ఉన్న అవమాన కరమైన సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవాయి మీద దాడి మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ పూర్తిగా విఫలం అయ్యారని ఆయన దుయ్యబట్టారు. గవాయి మీద దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీ ప్రదర్శన లో వివిధ సంఘాల, రాజకీయ, ప్రజా సంఘాల దళితులు పాల్గొనాలనీ విజయవంతం చేయాలని కోరారు.



# గుర్తుతెలియన వ్యక్తి మృతదేహం లభ్యం

*జనగామ టౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :*
గురువారం సాయంత్రం గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని కళ్లెంబ్రిడ్జి సమీపంలో లభించింది. సంఘటనకు సంబంధించి జనగామ పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... కళ్లెం బ్రిడ్జి సమీపంలో సుమారు 50నుంచి 60సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతిచెంది ఉండడాన్ని గమనించిన జనగామ గ్రామస్తులు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు జనగామ ఎస్‌హెచ్‌ఓ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతుడు చామనఛాయ రంగు కలిగి ఒంటిపై మెరూన్, గోధుమరంగు గీతలు గల అంగీ, దానిపై నీలంరంగు లైన్స్‌గల మరో అంగీ, నీలం రంగు డ్రాయర్ కలిగి ఉన్నాడని, అలాగే మెడకు ఒక వరుస గల నల్లని దారం కలిగి ఉన్నాడని, పై గుర్తులతో గుర్తుతెలియని మృతదేహానికి సంబంధించి ఎలాంటి వివరాలు లభించినా వెంటనే జనగామ పోలీసులకు సంబంధించిన జనగామ ఎస్‌హెచ్‌ఓ 8712-685202 నంబర్ లేదా, ఎస్ఐ - 8712 572132, పోలీస్‌స్టేషన్ -8712 685032 ఫోన్ నంబర్లకు సమాచారం అందించగలరని కోరారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**- రైతులకు అండగా.. కొనుగోళ్లకోసం స్పెషల్‌డ్రైవ్**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రతీసీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, నిన్న కురిసిన భారీవర్షం నేపథ్యంలో రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపైన అదనపు కలెక్టర్ రెవిన్యూ, ఆర్డీఓలు, మార్కెటింగ్, డిఆర్‌డిఓ, వ్యవసాయ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితర శాఖలకు చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూచేసి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటనష్టం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమశాతం చూసి కొనుగోలు చేయాలనీ, వర్షంవల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు. నవంబర్ మొదటి వారంలో ఇంకా ఎక్కువ ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందని, ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో వేగవంతంగా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో అధికారులు కూడా అంతే శ్రద్ధగా బాధ్యతగా విధులు నిర్వహించాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతీధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని, ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడా లన్నారు. అలాగే ప్రతీకేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని, ప్రతీకేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాల న్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, ప్రాపర్‌గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.



# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్..యువకుడు మృతి

*నర్మెట, అక్టోబరు 30 ప్రభాతవార్త :*
ఆగి ఉన్న లారీని బైక్‌తో ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన నర్మెట మండలకేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... జనగామ మండలం గానుగుపహాడ్ కు చెందిన రెడ్డబోయిన శివకుమార్ (23) ఆగాపేటలోని అత్తవారింటికి వచ్చి తిరిగి బైకుపై వెళుతున్న క్రమంలో మండల కేంద్రంలోని అంగడి రోడ్డులో ఆగిఉన్న లారీని వెనకనుండి ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్రమైన గాయాలు కాగా, 108లో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు శివకుమార్‌కు భార్య హారిక ఉంది. మృతుడి తండ్రి సిద్దులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

# వరద నీటి ఉధృతికి ఎద్దుమృతి..

*రఘునాథపల్లి, అక్టోబరు 30 ప్రభాతవార్త :*
అకాల వర్షంతో ఒక్కసారిగా వరదనీరు పశువుల కొట్టంలోకి చొచ్చుకరావడంతో కొట్టంలో కట్టేసిన ఎద్దు దుర్మరణం చెందిన సంఘటన మండలకేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ద్యావర సత్తయ్య తన వ్యవసాయ క్షేత్రంలోఉన్న పశువులకొట్టంలో బుధవారం రెండు ఎద్దులను కట్టేసి ఇంటికెళ్లాడు. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వెల్దివాగు పొంగి పొర్లడంతో వరద నీరు పంట పొలాల గుండా ఒక్కసారిగా పశువుల కొట్టంలోకి చేరడంతో కొట్టంలో కట్టేసిన సుమారు రూ.70వేల విలువైన ఎద్దు వరద నీటిలో చిక్కుకొని మృతి చెందింది. మరో ఎద్దును ప్రాణాలకు తెగించి రైతు సత్తయ్య వరద నీటి గుండా ఈదుతూ వెళ్లి కొట్టంలో ఎద్దును కట్టేసిన తాడును విప్పడంతో వరద నీటిలో ఈదు కుంటూ ఎద్దు తన ప్రాణాలను రక్షించుకుంది. వరద నీటిలో మునిగి ఎద్దు మృతి చెందడంతో రూ.70 వేల నష్టం జరిగిందని బాధిత రైతు రోదిస్తు తెలిపాడు. బాధిత రైతును ప్రభుత్వం అదుకోవాలని సహచర రైతులు కోరుతున్నారు.



# తుఫాన్‌తో పొంగిన వాగులు.. నిండిన చెక్‌డ్యాంలు

*బచ్చన్నపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలవ్యాప్తంగా మొంథా ప్రభావం కనబడింది. బుధవారం ఎడతెరిపిలేని వర్షం కురియడంతో గురువారం మండలంలోని పలు చెరువులు, కుంటల మత్తడులు దూకాయి. బచ్చన్నపేట గుడి చెరువు అలుగు పడింది. పోచన్నపేట పెద్దవాగుపై వరదపు నీరు ప్రవహించడంతో చెక్ డ్యాంలు నిండి అలుగు దూకాయి. వర్షాకాలం ఆరంభం నుండి నిండని చెరువులు దాదాపుగా నిండుకుండలా మారాయి. కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దాయిచేతికొచ్చిన పంటలు నీట మునిగాయి. తుఫాను ప్రభావంతో రైతులు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. రహదారులు చిత్తడిగా మారాయి. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గురువారం తుఫాన్ వర్షం లేకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రైతులు వానాకాలం పంటల నష్టం అయినప్పటికీ, యాసంగి వ్యవసాయానికి సాగునీటికి ఇబ్బంది లేకుండా బోరుబావులలో నీటిమట్టం పెరిగింది. వానాకాలం పంట నష్టపోయిన రైతాంగని ఆదుకోవాలని, కల్లాల్లో తడిసిన మొలకెత్తిన, ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



# కాటారం వార్త

## మోంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి

**-కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి**

**-తడిసిన ధాన్యాన్ని తాత్సారం చేయకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలి**

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మోంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని తాత్సారం చేయకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పీక కిరణ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి మోంథా తుఫాన్ వల్ల భారీ వర్షాలు పడి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో వేసిన అన్ని పంటలు చేతికి రాకుండా పోయాయన్నారు. మోంథా తీవ్ర తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో అన్ని పంటలు నష్టపోయినందున తక్షణమే కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తెలంగాణ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ 40 సెంటీమీటర్ల పైగా వర్షపాతం నమోదు అయిందన్నారు. ఈ కారణంగా వరి, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, మిరప తదితర అన్ని పంటలు మునిగిపోవడం, కొట్టుకపోవడం, పంటలు నేలమట్టం కావడం వల్ల అన్ని పంటలు చేతికి రాకుండా పోయాయన్నారు. రైతులు ఆరుగాలం కష్టం చేసి చివరి దశలో పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న రైతులు భారీ తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో తీవ్రంగా పంటలు నష్టపోవడం వల్ల రైతాంగం దిక్కుతోచని విధంగా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తినడానికి తిండి గింజలు వస్తాయో రావో తెలియని ఆందోళనతో రైతులు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో వరి పంట కోతలు నెలరోజుల నుండి



ప్రారంభం అయ్యాయి కానీ కొనుగోలు కేంద్రాలు పేరుకే అని, ప్రారంభోత్సవాలు చేసి ధాన్యాన్ని కొనకుండా తేమ, తాలు సమస్యలతో కొనుగోలు చేయకుండా ఉన్నందున అకస్మాత్తుగా తీవ్ర తుఫాన్ రావడం వల్ల కల్లాలలో ఉన్న వరి ధాన్యం నాని పోవడం, మొలకలు రావడం నోటి కాడికి వచ్చిన ధాన్యం నీటి పాలు అయ్యిందన్నారు. సకాలంలో వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే వరి రైతులకు అంత నష్టం జరిగేది కాదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరి రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని, అలాగే కోయని వరి భారీ వర్షంతో నేలమట్టం అయ్యిందన్నారు. ఈ తుఫాన్‌తో అన్ని పంటలకు నష్టం జరిగిందన్నారు. వరి పంట కోసి కల్లాలలో ఉన్న కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన అన్ని పంటలను పరిశీలన చేసి వరికి ఎకరాకు రూ.35వేలు, పత్తి తదితర వాణిజ్య పంటలకు రూ.50వేల చొప్పున పరిహారం ఇవ్వాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మన్

మహముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్ రెడ్డి వివాహానికి పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కన్వీనర్ మార్క రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ పిఏసిఎస్ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు రూపానాయక్, నాయకులు బొబ్బిలి వెంకటయ్య, సమ్మక్క తదితరులు ఉన్నారు.

## నూతన ఎంపీడీఓను సన్మానించిన పిఏసిఎస్ చైర్మన్

మహముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నిశాంత్ పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా గురువారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ మర్యాద పూర్వకంగా ఎంపీడీఓను కలుసుకున్నారు. ఈసందర్భంగా మండల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం శాలువాతో సన్మానింపజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కన్వీనర్ మార్క రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ పిఏసిఎస్ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు రూపానాయక్, నాయకులు బొబ్బిలి వెంకటయ్య, సమ్మక్క తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ నిశాంత్‌కు గంట్ల దేవేందర్ రెడ్డి ఘన సన్మానం

మహముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మహముత్తారం మండల నూతన ఎంపీడీఓగా నిశాంత్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని అభివృద్ధి పనులు, ఇతరత్రా సమస్యలపై ఎంపీడీఓతో వారు చర్చించినట్లు తెలిపారు. నూతన ఎంపీడీఓ నిశాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానింపజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెగడపల్లి యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామశాఖ అధ్యక్షునిగా జాటోత్ వినోద్**

మహముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో మహముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా జాటోత్ వినోద్, ఉపాధ్యక్షునిగా గుజరోత్ అనిల్, ప్రధాన కార్యదర్శిగా చేనపూరి రాకేష్, కార్యదర్శిగా పుల్యాల నాగరాజు, కోశాధికారిగా జాటోత్ రవి, అధికార ప్రతినిధిగా గుగులోతు అరుణ్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా కత్తర్ల రాజు గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా వావిళ్ళ రవిను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రాజారాం నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రామగిరి రాజయ్య , గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వావిళ్ల మధుకర్, నాయకులు గుగులోతు లచ్చిరాం నాయక్, పులియాల రాజు, వావిళ్ళ పోశయ్య, పోరిక మోతిలాల్, యువజన కాంగ్రెస్ నాయకులు, ముక్తోత్ సునీల్, గుగులోత్ అమర్ నాయక్, జాటోత్ తనిల్, రామగిరి రాజు, పుల్యాల రాంబాబు, భానోత్ అరుణ్, జాటోత్ వసంత్, అజ్మీర ప్రకాష్, బానోత్ రాజేందర్, గుండాల అజయ్, పుల్యాల ప్రభాకర్, వాంకుడోత్ పున్నం, భూక్య రాజకుమార్, కోర్ర జగ్గురం, తైనేని రాజకుమార్, జాటోత్ రఘురాం, రాళ్లబండి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఈ శేషగిరి రావు సేవలు మరువ లేనివి

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు**

**-పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



డిఈ శేషగిరి రావు ఈప్రాంతానికి అందించిన సేవలు మరువ లేనివని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు అన్నారు. గురువారం డిఈ శేషగిరి రావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాలు, పూలమాలలతో ఘనంగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీమల రాజు, తెప్పెల నరేష్, కన్నవేన తిరుపతి యాదవ్, కాంట్రాక్టర్ దేవారెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్**

**-అధికారులు సర్వే నిర్వహించి పరిహారం అందించాలని డిమాండ్**

కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త




అకాల వర్షాలతో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల నష్ట పరిహారం అందజేయాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ..గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి చేనులపై తడిసి ముద్దయిందని, వరి ఈదురు గాలులతో నేల వాలిందని, చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయని, అంతర్గత రోడ్లు కొట్టుకపోయాని, ఇండ్లు నేలమట్టం అయ్యాయని తెలిపారు. వఱుకు, చలిపిడుగులతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయని, మానేరు పరివాహక ప్రాంతాల్లో కరెంట్ మోటార్లు, విద్యుత్ తీగలు కొట్టుకపోయాని తెలిపారు. సంబంధిత అధికారులతో సర్వేలు నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. జాతీయ ఐక్యత దినోత్సవం(అక్టోబర్ 31)ను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

# విద్యా విధానాల్లో నాణ్యత పెంపుకు కృషి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా విధానాల్లో నాణ్యత పెంపుకు విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో మధ్యాహ్న భోజనం, ఆధార్ నమోదు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, ఆహార నాణ్యత తనిఖీలు, పిఎం శ్రీ పనులు పురోగతి, భవిత తదితర కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, హాజరు, మధ్యాహ్న భోజన పథక అమలు, డిజిటల్ విద్య, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పక పాఠశాలలు తనిఖీ చేయాలని అట్టి అంశాలపై నివేదికలు పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. యూ డైస్ నివేదిక ప్రకారం 26 బాలురు, 13 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, అలాగే 24 బాలురు,14 బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉపయోగకరంగా లేవని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇట్టి పాఠశాలలకు ప్రతిపాదనలు ఇవ్వాలని గత సమావేశంలో చెప్పానని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేలా టీచర్లు ప్రత్యేక పాఠశాల కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా మారేలా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందించాలని ఆయన సూచించారు. పాఠశాలలు నిర్వహణ ఖర్చులకు ధృవీకరణ నివేదికలు నివ్వాలని ఆదేశించారు. తన పర్యటనలో కంప్యూటర్స్ పరిశీలిస్తున్నానని చాలా చోట్ల పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి విద్యార్థులకు ఉపయోగంలోకి తేవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఈడబ్ల్యూ ఐడిసి ఏఈ జీవన్, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దొంతి

**-పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు**

నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



నెక్కొండ నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పర్యటించారు. తుఫాన్ ప్రభావంతో నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరగడంతో బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అదే విధంగా పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు, నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని



అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ సింగులాల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్, తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, ఎంపీడీఓ యాసం లావణ్య,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, బొమ్మెరా బోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, చల్లా పాపిరెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, షైక్ యాకుబ్ పాషా, గుంటుపల్లి ప్రభాకర్ రావు, ఎదునూరిప్రభాకర్, దుడిమెట్ల రాజు, రావుల రాజు, బాధవత్ సూర్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-తహసిల్దార్ ముప్పు కృష్ణ**

నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని నల్లబెల్లి మండల తాసిల్దార్ ముప్పుకృష్ణ పేర్కొన్నారు. (సివిల్ రైట్స్ డే ) పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం అన్ని విభాగాల అధికారుల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ అంటరానితనం తోపాటు కుల వివక్షత నిర్మూలన జరిగినప్పుడే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో నడుస్తారని ఆయన గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి చట్టబద్ధంగా హక్కులను సాధించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండి సాధ్యమైనంతవరకు ఇంట్లో నుండి బయటకు రాకుండా ఉండాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున. గ్రామస్తులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. శిథిలావస్థలో ఉన్న గృహాలలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ జె శుభనివాస్. మండల వ్యవసాయ అధికారి బి రజిత, మదర్ తెరిసా మహిళా సమాఖ్య ఏపీఎం సుధాకర్. ఉపాధి హామీ ఏపీవో వెంకటనారాయణ. ఎస్ఐ లక్ష్మారెడ్డి. రెవిన్యూ సిబ్బంది. గ్రామపంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకుల వినతి

నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



అకాల వర్షాలకు పంట నష్టపోయి, ఇండ్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్న బాధితులను ఆదుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు, పలువురు గ్రామస్తులు నెక్కొండ తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందించారు. మొంథా తుఫాన్ కారణంగా నిన్న కురిసిన భారీ వర్షానికి నెక్కొండ మండలంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది, అలాగే ఇండ్లు కోల్పోయి ప్రజలు తీవ్ర నష్ట పోయారు. దీనిపై మీరు, మీ సంబంధిత అధికారులతో వెంటనే గ్రామాలలోని పూర్తిస్థాయిలో పంట నష్టం పై సర్వే చేయించి రైతులకు ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఏకపక్షాన మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇది వరకు రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడం వల్ల పంట దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు అలాగే మొక్కజొన్న కనుగోల కేంద్రాల ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం వల్ల రోడ్లమీద మొక్కజొన్నలు ఆరబోయడం వల్ల పూర్తిగా నిన్న కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయాయన్నారు. పూర్తిస్థాయిలో సర్వే జరిపి జరిగిన పంట నష్టానికి వరి, మొక్క జొన్న, పత్తి పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు, నెలమట్టమైన ఇండ్లకు నష్ట పరిహారం చెల్లించాలని అలాగే తడిసిన ధాన్యం సరియైన మద్దత్తు ధర తో కొనుగోలు చేయాలనీ మేము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆందోళన చేస్తామన్నారు. రైతులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేష్, మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య, పాడిశెట్టి సత్యం, గరికపాటి కృష్ణా రావు, పట్టణ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు, నాదెండ్ల ప్రసాద్, రేగుల అశోక్, గంధకోటి నరేందర్, ఈదునూరి శ్రీనాథ్, అజ్మీర సుమన్, మురళి, శ్రీకాంత్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ జేఏసీ కన్వనర్‌గా గటిక విజయ్ కుమార్

నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ గా డాక్టర్ గటిక విజయ్ కుమార్ ను నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ లో గురువారం నియామక పత్రం అందించారు. వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన విజయ్ కుమార్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులుగా ఉన్నారు. సీనియర్ జర్నలిస్టు అయిన విజయకుమార్ పలు సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. హైదరాబాదులోని అశోక హోటల్ లో తెలంగాణ బీసీ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడం పై చర్చ జరిగింది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంతోపాటు చట్టసభల్లో కూడా బీసీ రిజర్వేషన్లు సాధించి రాజ్యాధికారంలో వాటా దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు పోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు త్వరలోనే బీసీ జేఏసీ చైర్మన్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రథయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఎందుకోసం జిల్లా నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్ అని కూడా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు.



ములుగు వార్త

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపిఎస్**

**పోలీస్ అమరవీరుల త్యాగాలకు**

**నివాళిగా మెగా రక్తదాన శిబిరం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా, ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం ములుగు డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపిఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ."రక్తదానం అనేది ప్రాణదానం తో సమానం అని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల



స్మరణోత్సవాల సందర్భంగా యువత, ప్రజలు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది ఇలా సుమారు 500 మంది స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని" అన్నారు. అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 180 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్, అదనపు ఎస్పీ శివం ఉపాధ్యాయ, ఐపిఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐలు దయాకర్, సురేష్, ఆర్ఐలు స్వామి, సంతోష్, వెంకటనారాయణ, ఎస్ఐలు, ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అనుష, ఆసుపత్రి సిబ్బంది, వరంగల్ మరియు ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనేవిడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలో**

**బందు విజయవంతం**

**ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడు సంతోష్**

ప్రభాతవార్తఏటూరు నాగారం అక్టోబర్ 30:

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతరత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో నీ డిగ్రీ, ఐటిఐ ,జూనియర్ కళాశాలలను టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు గత ఆరేండ్ల నుండి పెండింగ్లో స్కాలర్షిప్



ఉన్నాయనీ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లే 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, అదేవిధంగా పేద మధ్య తరగతి కుటుంబాల నుండి అనేకమందివిద్యార్థులు చదువుతున్నారనీ పై చదువులు చదువుకోవడానికి సర్టిఫికెట్ లు లేక ఇబ్బంది పడుతున్నారనీ ప్రైవేట్ యాజమాన్యాలు మీ యొక్క ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెప్పడంతో , సర్టిఫికెట్లు లేక ఉన్నత చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మేము అధికారంలో వచ్చిన వెంటనే100 రోజుల్లోనే బలోపేతం చేస్తాము ,దసరాకు ఇచ్చిన హామీని 600 కోట్లు ఇస్తామని సంక్రాంతి వరకు దశలవారీగాకొంత చెల్లిస్తామని మాటలు చెప్పడమే గాని చేతల్లో చేయడంలో లేదనీ గత ప్రభుత్వం చేసినట్లయితే ఈ ప్రభుత్వం చేస్తుందనీ దొంగకు దొంగే దొంగ అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందను విమర్శించారు. స్కాలర్షిప్లు విడుదల కాక పేద కుటుంబాల తల్లిదండ్రులు అప్పులు చేసి చదివించే పరిస్థితి నెలకొందని, విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనీ తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేసిఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుఈకార్యక్రమంలో డిగ్రీ కాలేజీ అధ్యక్ష కార్యదర్శులు శ్యామల రమేష్, వెంకటేష్, మండల కమిటీసభ్యులు వంశీ ,ఎట్టి శ్రావణ్, సాయి తేజ, పవన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల, విపరీతమైన పంట నష్టం

**ఆర్థికంగా నష్టపోయిన రైతులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త

మొంథా తుఫాన్ వలన మండలంలో సుమారుగా1000 ఎకరాల వరి పంట నేల మట్టమయింది, తుఫాన్ వలన రైతు సోదరులు ఆర్థికంగా పూర్తిగా నష్టపోయారు. మంగళవారం సాయంత్రం సమయం నుండి, గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయం వరకు ఈదుర గాలులతో వర్షం వలన పసర, గాంధీనగర్, మొద్దులగూడెం, కర్లపల్లి, లక్ష్మీపురం, దుంపల్లిగూడెం, గోవిందరావుపేట, చల్వాయి, రంగాపూర్, గ్రామాలలో వరి పంట పొలాలు నేలమట్టమైనాయి. రైతులను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పసర రాంపూర్, నేతాజీ నగర్, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పంట తడిసిపోయింది. మరికొందరూ ఆరబెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు వద్దకు వస్తే.. ధాన్యం ఆరేది ఏమో కానీ తడిసేదే ఎక్కువగా ఉందని ఆవేదనతో, కొంతమంది రైతులు టక్టర్ల సహాయంతో కోసిన వరి పంటను పచ్చి వడ్లని మిల్లుకు తీసుకోవడం జరిగింది. పచ్చివడ్లు క్వింటాకి 1800 రూపాయలు మిల్లర్లు ఇస్తున్నారని, రైతులు అన్నారు. అయితే వరి చేను కోసిన నాటినుండి పర్దాలు, తూర్పు పోత, కూలీలు, ఉదయం నేర్పడం, సాయంత్రం దగ్గరికి అనడం, కాటా ఖర్చులు, హమాలి ఖర్చులు, ఎకరం పొలం ఉన్న రైతుకు, సుమారుగా ప్రతి కింటకు 300 రూపాయల ఖర్చు వస్తుందని రైతులు లెక్కలు వేసుకొని, అమ్ముతున్నామని రైతులు అన్నారు. ఇలా అమ్మడం వలన ఎలాంటి వర్షం ఎప్పుడొస్తుందో తెలియదు కావున ఎలాంటి ఇబ్బందులు ఉండవు, మానసికంగా రైతులు ఆందోళన చెందవలసిన ఉండదని, ప్రశాంతంగా ఉండొచ్చని రైతులు అన్నారు. కొంతమంది రైతులు క్వింటాకు 500 రూపాయలు కలిసి వస్తాయని, వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు ఆరబోసుకొని అమ్మితే కొందరు రైతులు ఆలోచనలో ఉన్నారు. అలాగే రాంపూర్ కొనుగోలు కేంద్రంలో పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరిపోయింది. రైతులు గగ్గోలు పెడుతున్నారు. అకాల వర్షం అన్నదాతల్లో అనునిత్యం ఆందోళన రేకెత్తిస్తోంది. ఎప్పుడూ వర్షం కురుస్తుందోనని భయాందోళనలో రైతులు ఆందోళనతో దిగులు చెందుతున్నారు.



రైతు తోడుసు కొండయ్య పసర

మొద్దుల గూడెం గ్రామం రైతు తోడుసు కొండయ్య, రైతు తనకున్న మూడు ఎకరాల వరి పంట సాగు చేయడం జరిగింది. మూడు ఎకరాల పంట చేను నేలమట్టం అయ్యి, వర్షపు వరద పంట మీద నుండి వెళ్తుంటే ఆ రైతు ఏం చేయాలో అర్థంకాని స్థితిలో ఉన్నాడు. ఆ రైతు లబోదిబోమంటూ రోధిస్తున్నాడు. ఆ రైతు ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. మొంథా తుఫాన్ రైతులను నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా 2 కే రన్

వెంకటాపురం ప్రభాత వార్త,




భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న రాష్ట్రీయ ఏక్తా దివాస్ జరుపుకోవాలని 2014 అక్టోబర్ 10 న భారత ప్రభుత్వం ప్రకటించింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన గౌరవార్థం జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుతారు. దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి అన్ని పాఠశాలల్లోనీ, కళాశాలల్లోని విద్యార్థులతో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సూచించింది. ఈ దినోత్సవం నాడు విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞను చేయించడంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితానికి సంబంధించి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరింది. ఈ సందర్భంగాసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని "రాష్ట్రీయ ఏక్తా దివస్" సందర్భంగా వెంకటాపురం పోలీస్ వారి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వా ములు కావాలని వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు కోరారు.

## అక్రమంగా నిలువ ఉంచిన టేకు దుంగలు స్వాధీనం

వెంకటాపురం ప్రభాత వార్త,



అడవిలో అక్రమంగా టేకు చెట్లను నరికి దుంగలుగా మార్చి అక్రమంగా నిలువ ఉంచిన కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విషయం పూర్వపరాల్లోకి వెళితే వెంకటాపురం రేంజ్ అటవీ సిబ్బంది, బేస్ క్యాంప్ సహాయకులు గురువారం తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆలుబాక, ఎదిర సెక్షన్లకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో అక్రమంగా 10 టేకు దుంగల డంపు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో స్వాధీనం చేసుకున్న కలపను వెంకటాపురం అటవీశాఖ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్ కు తరలించారు. తదుపరి చర్యలు ఏమిటన్నది ఎఫ్ఆర్ఓ వెంకటా పురం వారి సూచనల ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు.

## పసరలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం: ఎస్సై

గోవిందరావుపేట ప్రభాతవార్త



నేడు శుక్రవారం దేశ మాజీ ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉదయం 6:30 నిమిషాలకు 'ఐక్యత కోసం పరుగు ( రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్సై అచ్చు కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, సర్దార్ పటేల్ సేవలు దేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం, ప్రతి ఒక్కరికి ప్రేరణ మనమందరం ఐక్యతతో స్ఫూర్తితో ముందుకు సాగితేనే, దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. అలాగే పసర నుండి గోవిందరావుపేట వరకు పరుగు ఏర్పాటు చేయబడిందని, యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ ఐక్యతకు తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.

# ఈదురు గాలులతో నేలకొరిగిన మిర్చి పంట

## అకాల వర్షంతో రైతన్న విలవిల

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 30:**



మండలంలో బుధవారం కురిసిన వర్షానికి ఈదురు గాలులకు మండలంలోని రామన్నగూడెం, రామ్ నగర్ , పరిసర పలు గ్రామాల్లో ఈదురుగాళ్లకు సుమారు 100 ఎకరాల్లోమిర్చి పంట నేలకొరగ డంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు విలవిల్లాడుతున్నారు. మోన్ థా తుఫాన్ ఎఫెక్ట్ తో వరి పంటలు నీట మునిగి పంట నష్టం వాటిల్లుతుందని పలువురురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే గత మూడు సంవత్సరాల నుండి పండించినపంటలకు గిట్టుబాటు ధర లభించక , పంటలకు పెట్టుబడులు దొరకక నానా ఇబ్బందులు పడుతూ ఈ సంవత్సరమైనా పంట దిగుబడి అధికంగా వచ్చి గిట్టుబాటు ధర లభిస్తుందని గంపెడు ఆశతో వేసుకున్న మిర్చిపంట నేలకొరగ డం, వరి పంటలు నీట మునిగడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పంటనుఅధికారులతో సర్వే చేయించి ఆదుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. గతంలోనే భారీ వర్షాలకు వరదలకు నష్టపోయిన పంటకు నష్టపరిహారం చెల్లిస్తానన్న ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని కనీసం ఇప్పుడైనా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు విన్నవించారు.

# నిండా ముంచిన మొంథా తుఫాన్

**-12గంటల పాటు ఏకదాటిగా ముంతతో కుమ్మరించిన మొంథా తుఫాన్**

**-తెలంగాణ చరిత్రలో కనివిని ఎరుగని మొదటి తొలి తుఫాను అంటూ పూర్వీకులు**

**-పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పినట్లు జలప్రలయం వస్తుందా భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మన్న జనావాసులు**

**-నోటికాడికి వచ్చిన మెతుకులను మింగకుండా చేసిందని రైతన్నల ఆవేదన**

**సంగెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ఇటీవల బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం పెనుతుఫానుగా మారడంతో దీనికి మొంథా అనే పేరుపెట్టిన వాతావరణ శాఖ ఈ పేరులోనే ఉంది మొంథా నిండముంచుడు అన్నట్లుగా ఆకాశానికి గండి పడ్డదా..! అన్నట్లు నింగికి నేలకు ఒకే దారతో 12గంటల పాటు ఏకదాటిగా మొంథా తుఫాను ఏకంగా కుండతో కుమ్మరించింది. దీనితో వరంగల్ ఉమ్మడి జిల్లా మొత్తం అతలా కుతలమై వరంగల్ పట్టణంలోని వీదులు, కాలనీలు చెరువుల్లా తలపించి ఇండ్లల్లో నీళ్ల రావడంతో బిక్కుబిక్కుమంటూ రాత్రంతా కుటుంబాలు జాగారాలు ఉండాల్సి వచ్చింది. హన్మకొండ జిల్లాలోని అటు సోమిడి చెరువు గండి పడటంతో గోపాలపురం నివాసుల ఇండ్లలోకి సుమారు రెండు మూడు మీటర్ల వరకు ఇండ్లలోని మొత్తం సామాగ్రం నీటమునగడంతో ఎప్పుడు ఏమౌతుందో అనే భయంతో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో తెలిపినట్లుగానే జల ప్రళయం వస్తుందా అనే ఆందోళనలో జనవాసాలు భయాందోళన చెందారు. దీంతో ఆగమేగాల మీద ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు సహాయ చర్యలు చేపట్టడంలో ముమ్మరమయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ కమీషనర్ ప్రీతిసింగ్ తమ సిబ్బందితో కలిసి స్వయంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో ఉన్న కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతాలకు చేరవేశారు. పట్టణాల్లో ఇలా ఉంటే ఇక పల్లెల్లోకి వెళితే అత్యంత దారుణమైన సంఘటనలు కనిపించాయి. దేశానికే రైతు వెన్నుముఖ లాంటి వాడని ప్రపంచ మానవ మనుగడ సాధించాలంటే మానవునికి పట్టెడు మెతుకులు అవసరం. ఆ పట్టెడు మెతుకులే కరువై పోతే మానవ మనుగడ ఎలా సాధ్యం అవుతుంది. తిండి ఉంటేనే కండ కలుగుతుంది. కండ కలవాడే దేశానికి అండగా ఉంటాడు. అందుకే జై జవాన్... జై కిసాన్.. అన్నారు. ఈ ఇద్దరు లేకపోతే ప్రపంచ మానవ మనుగడ కరుమరుగై పోతుంది. అందుకేనేమో అదును చూసి పదును పెట్టింది మొంథా తుఫాన్.

చలికాలంలో చలి, ఎండ కాలంలో వేడి వర్షాకాలంలో వర్షాలు, ఏఏయే కాలంలో ఆయా కాలతత్వాల ధర్మాన్ని పాటించాల్సిన కాల చక్రం తమ ధర్మ చక్రాన్ని దశను మార్చుకుంటుందా. అనే భావం కలుగుతుంది. కలి యుగంలో పాపం పెరిగిపోతుందా అనే భావోద్వేగం కలగకమానదు. మరి ఈ పాపం ఎవరి వెంట పడుతుంది. పట్టెడు అన్నం పెట్టే రైతన్న మెడకు చుట్టుకుంటుందా అనిపిస్తుంది. ఆరుగాలం కష్టపడి రేయింబగల్లు నిద్రాహారాలు మాని, అప్పులు తెచ్చి లక్షల పెట్టుబడి పెట్టి పంట పండించి జనానికో ముద్ద, నా కుటుంబానికో ముద్ద అన్నట్లుగా రైతు ఆశతో తన శ్రమను నేలతల్లికి దారపోస్తుంటారు. కాని ఇలాంటి పాపపు పెను తుఫాను వచ్చి ముంచేస్తుందంటూ రైతులు కళ కనలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాని తెలంగాణ చరిత్రలో ఏనాడు కనివిని ఎరుగని ఇలాంటి పాడుబడ్డ తుఫాను రైతన్నలకు నోటికాడికి వచ్చిన ముద్దను గుంజుకొని పోయిందంటే రైతుకు ఎంత నష్టపరిహారం చెల్లించినా సరిపోదని రైతులు వార్తతో తమ గోడును వెల్లిబుచ్చుకుంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. కోత దశలో ఉన్న వరి పొలాలు, ఇటు పత్తి చేనులు ఏరుతున్న తరుణంలో పత్తి చేనులు తడిచి ముద్దవ్వడంతో దిగుబడి తగ్గిపోతుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. సంగెం మండలంలో ఎక్కువ శాతం వరి పొలాలు నీటమునిగి, కొన్ని పొలాలు నేలమట్టం కావడంతో ఒక్క గింజ కూడా చేతికి రాకుండా పోయిందని రైతులు ఆందోళన చేందుతూ మహిళా రైతులు బోరున విలపించారు. రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ సమావేశం


**భూపాలపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ తో గురువారం సింగరేణి అధికారులు స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సింగరేణి అధికారులు హాజరు కాగా ప్రాతినిధ్య సంఘము నుండి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి పి రాజేందర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో లేవనెత్తిన పలు అంశాలను సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండి క్వాంటర్స్ అన్ని బ్లాక్ లకు గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని, కేటీకే 6వ గని వరకు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. కేటీకే 1 గనిలోని 1,2 సేమ్ లలో ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, సింగరేణి సూప ర్ బజార్లో జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న ప్రమోష న్లను పారదర్శకంగా చేపట్టాలని, కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు సర్ఫేస్లో లైట్ జాబ్ కల్పించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన జేపీసీ నాయకులు

**టేకుమట్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

టేకుమట్ల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ పంగిడిపల్లె మాజీ ఎంపీటీసీ గంధం వజ్ర సారయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న టేకుమట్ల మండల జేపీసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఊటీ పెల్లి శ్రీనివాస్, తోట రాయమల్లు, కొయ్యల రాము, ఓం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# నీట మునిగిన పంటల పరిశీలన

**బయ్యారం,అక్టోబర్30,ప్రభాతవార్త:**



మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పంటలు నీటమునిగాయి. దీంతో గురువారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో కలసి మండలంలోని బయ్యారం, జగ్గుతండా, నామలపాడు, కోటగడ్డ, పందిపంపుల గ్రామాల్లో ప్రాథమిక పంట నష్టాన్ని అంచనా వేయుటకు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పాకాల వాగు, పందిపంపుల వాగు పరిసర ప్రాంతాల్లో వరిపంట నీటిమునిగినట్లు తెలిపారు. మొత్తంగా 2488ఏకరాల్లో వరిపంట, 192ఏకరాల్లో పత్తిపంటకు నష్టం వాటిల్లినట్లుగా గుర్తించామన్నారు. నష్ట నివేదికను వ్యవసాయ కమిషనరేట్‌కు నివేదించి శాఖ కార్యాలయం నుండి అనుమతి లభించగానే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని లెక్కించి అర్హులైన రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. బయ్యారం పెద్దచెరువును సందర్శించి పరిస్థితి సజావుగా ఉందని, అలిగేరు పూర్తిగా నియంత్రణలో ఉందని తెలిపారు. తుఫాన్ పరిస్థితులును దృష్టిలో ఉంచుకొని రైతులు పంట రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏఈవోలు నాగరాజు, తేజస్విని, ఫయాజ్, అఖిల్, రైతులు భాస్కర్‌రెడ్డి, వెంకటనారాయణ, శ్రీనివాస్, రామారావు తదితరులు ఉన్నారు.

# పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ పంట సాగుచేయాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్30,ప్రభాతవార్త:**



వరి పంటకు బదులుగా ఆయిల్‌ఫామ్ పంటను సాగుచేసి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 8358ఎకరాల్లో రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్నారని ఏకరానికి లక్ష ఆదాయం పొందుతున్నారన్నారు. ఆయిల్‌ఫామ్ గెల ధర రూ.19,400 లకు పెరిగిందని, నీరు పుష్కలంగా ఉన్న ప్రతి రైతు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ పంట సాగుచేయాలన్నారు. జిల్లాలో అనువైన నేలలు, వాతావరణం తదితర అన్ని రకాల ఉద్యాన పంటలు, ఆయిల్‌ఫామ్, కూరగాయాలు, పూలు, మల్బారి వంటివి సాగుచేయుటకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మల్యాలలో ఉద్యాన పరిశోధన కేంద్రం ఉందని, ఇక్కడి శాస్త్రవేత్తల ద్వారా విస్తరణ సిబ్బందికి, రైతులకు పంట సాగుపై పలు సాంకేతిక సలహాలు నిత్యం అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యమ్నాయ పంటలు, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుచేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు.

# మొంథా తుఫాన్ బాధితులకు క్రెడాయి ఆధ్వర్యంలో అన్నదానం

.ప్రభాతవార్త సుబేదారి:

మొంథా తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు సాయంగా క్రెడాయి వరంగల్ వారు తమ సిఎస్ఆర్ (దిళీళి) నిధుల ద్వారా సుమారు 1,500 మందికి అన్నదానం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.100డ్మ రోడ్ (శ్యామల గార్డెన్స్ )మరియు పోతన నగర్ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు ఈ సహాయం అందించడం ద్వారా క్రెడాయి వరంగల్ సభ్యులు తమ సామాజిక బాధ్యతగా అండగా నిలిచామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాయిని అమరేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్,ఎగ్జిక్యూటివ్



కమిటీ సభ్యులు చైర్మన్ తిరుపతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి , ఉపాధ్యక్షుడు ఎల్. రజనీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కొండా రెడ్డి, నాగరాజు, వెంకట మల్లా రెడ్డి; కోశాధికారి వరుణ్ అగర్వాల్; ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రాజ్‌కుమార్, నిది సభ్యులు మనోహర్, బాబు రావు !! క్రెడాయ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

ప్రభాతవార్త సుబేదారి:..

"మొంథా" తుఫాను ప్రభావంతో వరంగల్ జిల్లాలో అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులుగా ఉన్న వారికి న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ ద్వారా కరీమాబాద్, ఉర్సు గుట్ట ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న వారికి మరియు హంటర్ రోడ్ లోని బీట్ బజార్ ప్రాంతంలో ఉన్నవారికి పాలు, 800పులిహోర ప్యాకెట్లను మరియు 1000మంచినీటి ప్యాకెట్లను అందజేయడం జరిగింది. వరదలలో చిక్కుకున్న వారికి కల్పించే సౌకర్యాలను, తీసుకుంటున్న చర్యలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను అడిగి తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలను గుర్తించి,



అందరికీ సహాయ సహకారాలు అందించాల్సిందిగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ మరియు పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హాస్టల్ విద్యార్థులకు బాసటగా నిలిచిన డి వై ఎస్ ఓ అశోక్ నాయక్

బృందం..ప్రభాతవార్త సుబేదారి:

బుధవారం రోజు మొంథా తుఫాన్ హనుమకొండ ,వరంగల్ జిల్లాలను భారీ వరదలతో ముంచెత్తాయి , ఈ వరద ప్రభావంతో హనుమకొండలోని వివిధ కాలనీలు జలమయమయ్యాయి హనుమకొండలోని బస్టాండ్ పరివాహక ప్రాంతామంతా కూడా నీటి మునిగాయి ఇందులో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో విపరీతమైనటువంటి నీళ్ళు చేరిపోవడంతో స్పోర్ట్స్ హాస్టల్ లో ఉన్న క్రీడాకారులు జలదిగ్బంధంలో ఉండిపోయారు ఈ విషయం తెలుసుకున్న హన్మకొండ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ నాయక్ హుటాహుటిన తన సిబ్బందితో పాటు పోచులు కోర్సులు కోచ్ లు సీనియర్ క్రీడాకారుల సహకారంతో హాస్టల్ విద్యార్థులను ఒక్కొక్కరిగా బయటకు తీసుకువచ్చి హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలకు తరలించారు ఈ క్రమంలో వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు దీనితో క్రీడాకారులు క్రీడాభిమానులు అశోక్



కుమార్ నాయకత్వంలోని బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తను చూపించిన తెగువకు విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు

# హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ (గురువారం) 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలో 15 కాలనీలు గోకుల్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ కుంట, హనుమకొండ చౌరస్తా, ఎన్జీవోస్ కాలనీ రోడ్, భగత్ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ, జవహర్ కాలనీ, భీమారం మెయిన్ రోడ్, కాపు వాడ, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, తిరుమల్ నగర్ లు వరద నీటి ముంపునకు గురైనట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వే లలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. ఇందులో నడికూడ మండలం కంఠాత్మకూర్, ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జిలుగుల రోడ్డులో శివాలయం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బతిన్నట్లు వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పరిధిలోని చెన్నబోయిన కుంట కు అప్రాన్ వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు తెలిపారు.. ఇందులో కాజీపేట ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు . గుండ్ల సింగారంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో వందమంది, వనమాల కనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదుగురికి, ప్రగతి నగర్ లోని ఐడియల్ స్కూల్ లో 60 మంది , బంధం చెరువు దగ్గర ఉన్న భవిష్య నిధి కార్యాలయంలో 60 మంది, సి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కు చెందిన 470 మంది విద్యార్థినిలను హసన్పర్తి లోని రెండు కేంద్రాలు, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుమల కాలనీకి చెందిన 17 మంది, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన 18 మంది, కాపు వాడ కు సంబంధించిన పదిమందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలోని 12రోడ్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 21 రోడ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి పంట 33348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరద సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డిఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.






# మానవత్వం చాటిన శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు



హసన్ పర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో తన స్నేహితుడి టైలర్ షాపులో ఆకస్మాత్తుగా మంటలు తలెత్తడంతో ఎలాగైనా సహాయం చేయాల నే తత్వంతో టైలర్ మిషన్ లను బయటపెడుతున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదానికి గురైన భయ్యా సదానందం నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న హసన్ పర్తి శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు మానవత్వ దృక్పథంతో అతని చికిత్స నిమిత్తం 40 వేల రూపాయలను గురువారం భయ్యా సదానందం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా భయ్యా సదానందం త్వరగా కోలుకొని అతని కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో, స్నేహితులతో ఆరోగ్య జీవితాన్ని గడపాలని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని, పెద్దమ్మ తల్లి దేవతలను వేడుకుంటున్నట్లు సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, పాపి శెట్టి శ్రీధర్, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, అరెల్లి వెంకటస్వామి, ఎలుక రాజు సదానందం, కోడెల మురళి, గౌరిశెట్టి కృష్ణమూర్తి, పుల్ల దుర్గారావ్, పెద్దమ్మ శ్రీనివాస్, గోపరాజు ఉదయ్ కుమార్ లు తెలిపారు.

# రైతు కష్టం నీటి పాలు

ఐనవోలు,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ప్ర భావంతో అకాల వర్షం కురిసి చెరువులు,కుంటలు,వాగులు ఉప్పొంగాయి.దీంతో మండల వ్యాప్తంగా వరి,పత్తి తదితర పంటలులు తీవ్రంగా దెబ్బతి న్నాయి.వరి పంట చేతికందే క్రమంలో నేలకొరిగి జలమయం కావడంతో రైతులు కన్నీరు ము న్నీరయ్యారు.కక్కిరాలపల్లి గ్రా మ కొచ్చేరువు నుండి వచ్చే వ రద నీరు ఉర చెరువులోకి చే రాలి.కానీ వరద తాటికి ఒడ్డు తెగి అదే గ్రామానికి చెందిన ప డిదల శ్రీనయ్య వరి పంట మీ దుగా వరద నీరు ప్రహించడం తో రైతు కంటతడి పెట్టి ఆందో ళన చెందాడు.సంబంధిత అధి కారులు ఫీల్డ్ మీదకు వచ్చి త నను ఆదుకోవాలని రైతు కోరా రు.కాగా అకాల వర్షంతో రహ దారులన్నీ జలమయమై వా హనదారుల రాకపోకలకు అం తరాయం కలగడంతో తీవ్ర ఇ బ్బంది పడ్డారు.లోతట్టు ప్రాంతా లు జలమయమయ్యాయి.భా రీ వర్షంతో వరి పంటలు నీట మునిగి రైతులు నష్టపోయారు. లోతట్టు ప్రాంతాల్లో సుమారు చాలా ఎకరాల వరకు వరి పం టలు నీట మునిగాయని,ఆరు గాలం శ్రమించి పండించిన పం ట నోటి కందే క్రమంలో రైతు క ష్టం నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మెంతా తుఫాన్ తో రైతన్న నోటికాడి బుక్క నీళ్లపాలు

రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 30 రాయపర్తి మండలంలోని వివిధ కుంటలు చెరువులు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జాతీయ రహదారి హైవే నెంబర్ 563 మెంతా తుఫాన్ తో వాగు లాగా మారిపోయింది. చెట్లు కూలి, ముఖ్యంగా పత్తి పంట ఖరీఫ్ వరి ధాన్యం నీటమునికి అన్నదాతల ఆక్రందన అరిగోస ప్రకృతి విపత్తు వలన ధైర్యం కోల్పోయిన రైతన్నలను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, పలువురు రైతులు వాపోతున్నారు, మెంతా తుఫాను మాకంత తీవ్ర అన్యాయం చేస్తుందని మా కడుపు కొడుతుందనే అనుకోలేదని, తీర నోటి కాడికి వచ్చిన పంట లాక్కొని పోయింది ఈ తుఫాన్ అని బోరున విలపిస్తున్నారు. ఎప్పుడు పడని విధంగా ఈ సంవత్సరం పంట కోసే టైంలో ఇంత తుఫాన్ రావడం ఇదే మొదటిసారి అని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం మా తడిసిన ధాన్యానికి సరైన మద్దతు ధర ఇచ్చి రైతును ఆదుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవించుకుంటున్నారు. చెర్లలో చేపలు కూడా లేకుండా ఖాళీ అయిన చెరువులలో మత్స్యకారులు జీవనోపాధి దెబ్బతిని వారు కూడా బోరున విలపిస్తున్నారు. రాయపర్తి మండలంలో కొన్ని కోట్ల పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. త్వరలోనే గౌరవ ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో, పాలకుర్తి నియోజకవర్గం మొత్తం పర్యటించి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలియజేశారు.

# నగరాన్ని ముంచెత్తిన మొంథా

**జలదిగ్బంధంలో పలు కాలనీలు**

**సహాయార్థం కోసం చూస్తున్న బాధితులు**

**ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం**

**ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకున్న భాదితులు**



వరంగల్ సిటి అక్టోబర్30 ప్రభాతవార్త

వరంగల్ నగరం లో కురిసిన మొంథా తుపాను ప్రభావానికి నగరాన్ని నీటిలో ముంచి ఎత్తిన చందంగా తయారైంది అని పలువురు విమర్శిస్తున్నారు.మొంథా తుపాను బీభత్సం జరిగి ఇరువై నాలుగు గంటలు దాటిన కూడా వరద ప్రభావం నుండి వరంగల్ నగరం తేరుకోలేదని మేధావులు,ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితులు ఎదురౌతున్న ప్రభుత్వాలు మాత్రం తూతూమంత్రంగా తాత్కాలిక పనులకు మొగ్గు చూపుతున్నారే తప్ప శాశ్వత పనులకు మోక్షం చూపలేకపోవడం వలనే పలు కాలనీలు మొంథా తుపాను దెబ్బకు జలదిగ్బంధంలో ఉన్నాయని మేధావులు,నగర ప్రజలు మండిపడుతున్నారు. తిండి, త్రాగు నీరు లేక సహాయార్థం కోసం భాదితులు ఎదురు చూస్తున్నారు. రామన్నపేట,పోతన్న నగర్ లో నిన్న రాత్రి కరెంట్ లేక ఇబ్బందులు ఎదురు కున్నారు.ప్రభుత్వ అధికారుల సహాయంతో బిఆర్ నగర్,ఎన్ఎన్ నగర్,ఎమ్ ఎస్ నగర్ డిఎన్ నగర్ కాలనీల లోని ప్రజలు ఉర్స్ ప్రభుత్వ పాఠశాలల్లో తలదాచుకున్నారు.అలాగే నగరం లోని రంగసాయిపేట,శివనగర్, దేశాయిపేట, సాయిరాం నగర్ వెళ్ళే దారులు,పలు వీధులు,ప్రధాన రహదారులు సైతం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.గంటల కొద్ది ప్రయాణం చేసిన గమ్యం చేరలేని పరిస్థితులు నెలకొన్నాయి.




## తుఫాన్ దృష్ట్యా పత్తి, వరి పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తలు

**ఏవో గీసుకొండ**

గీసుకొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త



గీసుకొండ మండల రైతులకు ఖిమండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ బాబు ఖి పంటల సంరక్షణకు సూచనలు ఇచ్చారు. పొలాల్లో నీరు నిల్వకుండా చూడాలి. నీరు ఉంటే వేర్లకు ఆక్సిజన్ అందక కుళ్ళిపోతాయి. పడిపోయిన మొక్కలను పైకి లేపి కట్టాలి. తుఫాన్ వల్ల అధిక తేమ దృష్ట్యా మొక్కలకు ఫంగల్, తెగుళ్ల వచ్చే అవకాశం ఉంటుంది. వీటి నివారణకు ఒక ఎకరాకు 200 మిల్లీలీటర్ల హెక్షా కొనజోల్ లేదా ప్రొపి కొనజోల్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వర్షంలో కాయలు తడిచి గింజలు మొలకెత్తకుండా 1!! యూరియా ద్రావణం (10 గ్రాముల యూరియా/ లీటర్ నీటికి ) పిచికారీ చేయాలి. తుఫాన్ తర్వాత పచ్చ దోమ, తెల్ల తెగులు చురుకుగా సోకే అవకాశం ఉంటుంది. వాటి నివారణకు ఇమిడా క్లోప్రిడ్ 1 మిల్లీలీటర్/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. వర్షం తగ్గిన తర్వాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే "మానిపండు తెగులు"రావచ్చు. దీని నివారణకు ఎకరాకు 200 మిల్లీలీటర్ల ఖిప్రొపి కొనాజోల్ఖి పిచికారి చేయాలి. కంకిలో మొలకలు కనబడితే నీరు బయటకు తీసిన తర్వాత 5!!(50 గ్రాముల కళ్ళు ఉప్పు / లీటరు నీటికి) కలిపి పిచికారి చేయాలి. ఇది గింజ మొలకెత్తకుండా, రంగు మారకుండా ఉంటుంది. కల్లాల మీద కుప్పలు ఉన్నప్పుడు పరుదలు కప్పుకొని రక్షి ంచుకోవాలి. ధాన్యము రెండు మూడు రోజులు ఎండబెట్టడానికి వీలుకాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తకుండా,రంగు మారకుండా ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కల పి మొలకెత్తకుండా రక్షి ంచుకోవాలి.

## కూలీన రాతి కోట తప్పిన పెను ప్రమాదం

వరంగల్ సిటి అక్టోబర్30 ప్రభాతవార్త



ఖిలావరంగల్ లోని పడమర కోట నుంచి మధ్య కోటకు వెళ్లే దారిలోబుధవారం రాత్రి మొంథా తుపాను ప్రభావం తో కురిసిన భారీ వర్షానికి రాతి కోట కు చెందిన పెద్ద బండరాళ్లు కూలి రోడ్డుపై పడిపోయాయి.అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఎవరూ ఆ మార్గంలో వెళ్లక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.ఖిలా వరంగల్ కోట గోడలు చాలా కాలంగా దెబ్బతిన్నా కూడా ఆర్కియాలజీ విభాగం ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదని స్థానికులు విమర్శించారు. అధికారునిరక్ష ్యంతో చారిత్రక కోట ధ్వంసమై, ప్రజలకు, వాహనాదురులకు సైతం ప్రమాదకరంగా మారుతోందని తీఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడుముళ్ల చెట్లను తొలగించి పరిరక్షి ంచాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కోట చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనకుగురవుతున్నారని తెలిపారు. పురావస్తు శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:

గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని రోడ్డు గండి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని మాజీ సర్పంచ్ సల్పాలు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్ల నర్సింగాపూర్ నుండి కొత్తకొండకు వెళ్లే ప్రధాన రహదారి తుఫాన్ వరద దాటికి గండిపడి రైతుల రాకపోకలకు అంతరాయం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం ఇటీవలనే జరిగిందని నాణ్యత లోపాల వల్లనే గండి ఏర్పడిందని రోడ్డు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత రాత్రి గండిపడి తృటిలో ఆటో ప్రమాదానికి గురైన ప్రయాణికులు డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నారని ఇప్పటివరకు పోలీస్ శాఖ తప్ప ఏ అధికారులు స్పందించలేదని వాపోయారు.



## ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు

**డాక్టర్ బిసాంబశివరావు డిఎంహెచ్వో**

వరంగల్వరంగల్ సిటీ అక్టోబర్ 30 ప్రభాతవార్త



మెంథో తూఫాన్ భాధితులకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వెంకటాపురంలో పర్యటించి వ్యాక్సినేషన్, రికార్డులను, ఐఎల్ఆర్, మందుల నిల్వల స్టోర్ పరిశీలించారు. అధిక వర్ష సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినారు. గర్భిణీ స్త్రీలను సురక్షి తముగా ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్మిట్ చేయాలని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్ష ప్రభావం వలన ప్రజలకు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని బయటి ఆహార పదార్థాలను తీసుకోరాదని అన్నారు. అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపు ,డెంగ్యూ, తీవ్రమైన నీళ్ల విరేచనాలు, టైపాడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించి తగిన పరీక్షలు చికిత్సలు తీసుకొని అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండాలని కోరారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిర్దేశించిన ఉద్యోగం చేస్తున్న హెడ్ క్వార్టర్ లలోనే ఉండి తగిన సేవలు అందించాలని ఆదేశించినారు. వైద్యాధికారులు సిబ్బంది సీసీ నాగరాజు మొదలగు వారు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం పరామర్శ

భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:

కొత్తపల్లి గ్రామంలోని మృతుడి కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. బుధవారం రోజున తుఫాన్ ప్రభావం వల్ల ఏర్పడిన నీటి గుంటలో అర్ధరాత్రి మృతి చెందిన అప్పని నాగేంద్ర కుటుంబాన్ని మంత్రి పరామర్శించి మృతుడి కుటుంబానికిభరోసా ఇచ్చారు



## రైతన్నలను ప్రభుత్వ ఆదుకోవాలి: సిపిఐ



భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:

మెంత తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మండల పరిధిలోని తుఫాను బారిన నష్టపోయిన రైతు బాధితులను పరామర్శించి వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000, పత్తికి 50,000, మొక్కజొన్నకు 30000 నష్టపరిహారం నుంచి రైతన్నలను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని ఆదరి శ్రీనివాస్అన్నారు

## నీటిలో మునిగి వ్యక్తి మృతి

భీమదేవరపల్లిఅక్టోబర్ 30 ప్రభాతవార్త:



కొత్తపల్లిగ్రామంలో వర్షపు నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందాడు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం కొత్త పల్లి గ్రామానికి చెందిన అప్పని నాగేందర్ వరంగల్ ప్రైవేట్ ఫైనాన్స్లో పని చేస్తూ అర్ధరాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా కొత్తపల్లి బీసీ కాలనీ శివారులో నీటి గుంటలో పడి మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

## ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికి కంట్రోల్‌రూం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

వరిధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే



సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు




పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్ తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ 8520991823 నెంబరును సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు.

## మొంత తుఫానుకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

మొంత తుఫాను వల్ల నష్టపోయిన పత్తి, వరి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం బృందం పత్తి, వరి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, పత్తి పూర్తిగా తడిసి తీయలేని పరిస్థితి ఏర్పడిందని, అలాగే కోతకొచ్చిన వరి పూర్తిగా నేలకొరిగిందని, ఐకెపి సెంటర్లలో రైతుల పోసినటువంటి వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని, ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వ అధికారులు కొనుగోలు చేయాలని వారికి తగినటువంటి వరి ధాన్యం సంచులను వెంటనే అధికారులు అందించి కొనుగోలు చేయాలని కోరారు. నేలకొరిగిన పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించి అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు. వరి, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిచో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెం రాములు, మినలాపురం ఎల్లయ్య, బైరగోని బలరాములు, రామగళ్ళ అశోక్, గంగరబోయిన సమ్మయ్య, బోడపట్ల బాలరాజు, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి, ఆమ్రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్

*జనగామ టౌన్, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ ఆస్పత్రిని జిల్లా అదనపు కలెక్టర్






పింకేష్‌కుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా జీజీహెచ్ జనగామ ఆస్పత్రిని రేడియాలజీ విభాగాన్ని పరిశీలించారు. అనంతరం రేడియాలజీకి సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ జనగామ, డీపీఎం జనగామ, ఏఈపీఆర్, ఆర్ఎంఓ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టం పరిహారం తక్షణం చెల్లించాలి

*నర్మెట, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

తుఫాన్ ప్రభావంతో పంటనష్టం పోయిన రైతులకు ఎకరాకు రూపాయలు లక్ష పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోట్ల శేఖర్ అన్నారు. మండల కార్యదర్శి పండుగ రాజారాం ఆధ్వర్యంలో రైతుల



పొలాలను గురువారం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. అప్పులుచేసి ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికి అందుతాయనుకున్న సమయంలో తుఫాన్ రైతులు కోలుకోలేని నష్టాన్ని మిగిల్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమం చేపడుతామన్నారు. జిల్లా కమిటీ సభ్యులు పోతుకనూరి ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమికెట్టి ఆర్య, మండల కమిటీ సభ్యులు ఐరుగు కృష్ణమూర్తి, మేకల రమేష్, బండి నాగరాజు, బండి కరుణాకర్, వీరేందర్, దేవ్ సింగ్, రజినీకాంత్, రాములు, మహేష్, కాసర్ల పరుశురాములు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జిలో నీటి నిల్వతో రాకపోకలకు అంతరాయం

*గార్ల,అక్టోబర్30,(ప్రభాతవార్త):*

తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి జీవంజిపల్లి, గండితండాలకు వెళ్లడానికి రైల్వే అధికారులు నిర్మించిన అండర్‌బ్రిడ్జిలో వరద నిలువడంతో ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు లేకుండా నిర్మించిన అండర్‌బ్రిడ్జిలో నిత్యం నీరు లీక్ అవుతూ ప్రమాదకరంగా మారుతుందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రైల్వే అధికారులు స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న అండర్‌బ్రిడ్జి కింద నీటి నిల్వ లేకుండా మరామత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**జనగామ వార్త**

## రైతులు అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం..

**- వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**

*జనగామ టౌన్, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

తుఫాన్ ప్రభావంతో రైతులు అధైర్యపడవద్దని వారికి అండగా ఉంటామని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి జనగామ వ్యవసాయ మార్కెట్





యార్డు వద్ద ఉన్న ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యంను మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఐకేపీ నిర్వాహకులతో మాట్లాడి త్వరగా వడ్లను లిఫ్టింగ్ చేయాలని కోరారు. అదేవిధంగా రైతులకు మళ్లీ వర్షం వస్తే ఏవిధంగా ఉండాలని తగు జాగ్రత్త చర్యలు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని, రైతులకు మేము అండగా ఉంటామని అదేవిధంగా ఎక్కడాకూడా రైతులకు ఇబ్బంది కలుగనీయవద్దని ఈసందర్భంగా చైర్మన్ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏడీఈ అపర్ణ, ఏఎంసీ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి జీవన్‌కుమార్, ఏఈఓ అనిల్, సీసీ వెంకటేశ్వర్లు, ఏఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఐకేపీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉజ్వల ఉచితగ్యాస్ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**- హెచ్‌పీ గ్యాస్‌డీలర్ బొడ్డుహరీష్**

*బచ్చన్నపేట, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేట మండలపరిసర ప్రాంత ప్రజలు మండలంలోని లింగంపల్లి హెచ్‌పీ గ్యాస్ నందు ప్రధానమంత్రి ఉజ్వాలా యోజన పథకంకింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పొందటానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, కొత్త రేషన్ కార్డులు గలవారు సద్వినియోగం చేసుకోవాలని గ్యాస్‌డీలర్ బొడ్డు హరీష్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ నూతనంగా రేషన్‌కార్డ్స్ పొందిన వారు అర్హులని, లబ్ధిదారులకు కావాల్సిన డాకుమెంట్స్‌లో రేషన్ కార్డులో ఉన్న అందరి ఆధార్‌కార్డ్స్ జిరాక్స్, బ్యాంకు అకౌంటు, పాస్ ఫొటోస్-3, ఫోన్ నెంబర్‌తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌పీ గ్యాస్ డీలర్ బొడ్డుహరీష్ కోరారు.

# పంటనష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనావేసి రైతులను ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మొంథా తుఫానుతో తీవ్రంగా వరి పంటతో పాటు ఇతర పంటలు భారీగా నష్టానికి గురయ్యాయని పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను నష్టాన్ని అంచనా వేసేందుకు చెన్నారావుపేట, నెక్కొండ మండలాలు తిరిగి స్వయంగా పరిశీలించానన్నారు. నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో 28 నుంచి 30 సెం.మీ. వర్షాపాతం నమోదై పంటలతో పాటు రోడ్లు ధ్వంసం అయ్యాయి. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం మండలాల్లో 20సెం.మీ. వర్షాపాతం నమోదైంది. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలోనూ గొలుసు వేసే దశలో ఉండని వర్షానికి వరి పంట దెబ్బతిందన్నారు. డివిజన్‌లో 70వేల ఎకరాల్లో వరి పంట సాగైందని, ప్రస్తుతం వరద నీటి ప్రవాహం ఇంకా ఉన్నందున ప్రాథమిక స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేశామని నీటి ప్రవాహం తగ్గిన తర్వాత రెవిన్యూ వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖాధికారులతో పూర్తి స్థాయి సర్వే చేయించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. వరితో పాటు పత్తి, మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయని అదేవిధంగా లోలెవల్ కాజ్వేలు, కల్వర్టులు దెబ్బతిన్నాయన్నారు. తుఫానుకు కొన్ని రోజుల ముందే రోడ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నెక్కొండ నర్సంపేట మధ్య దయ్యాలవాగు, చెన్నారావుపేట సమీపంలో ముగ్ధుంపురం లోలెవల్ బ్రిడ్జి, గూడూరు నెక్కొండ మండలాల మధ్య అమీన్‌పేట వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, నెక్కొండ కేసముద్రం మధ్య గోడౌన్ల సమీపంలో వెంకటాపురం, తోపనపెల్లిల మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, నందిగామ, రేలకుంట సమీపంలో మాదన్నపేట వాగుపై అశోక్‌నగర్ వద్ద కూడా హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రోడ్ల నిర్మాణం కోసం ప్రారంభించిన హామ్ పథకంలో నర్సంపేట నుంచి వరంగల్ వరకు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ నిర్మాణం, నర్సంపేట నుంచి నెక్కొండ పదిమీటర్ల వెడల్పు, నర్సంపేట నుంచి గూడూరు పదిమీటర్ల వెడల్పు నెక్కొండ నుంచి కేసముద్రం పదిమీటర్ల వెడల్పు, నర్సంపేటలోని మెడికల్ కళాశాల నుండి పాఖాల వరకు ఏడు మీటర్ల వెడల్పు నర్సంపేట నుంచి నల్లబెల్లి మీదుగా మహ్మద్ గౌస్‌పల్లి వరకు ఏడు మీటర్ల వెడల్పు, నెక్కొండ నుంచి ఇంటికన్నె రైల్వే స్టేషన్ వరకు పది మీటర్ల వెడల్పు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా నర్సంపేట పట్టణంలో రూ.25 కోట్లతో 60 కిలో మీటర్ల ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రూ.300 కోట్లతో రోడ్ల నిర్మాణం, 46 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశామన్నారు. వర్షానికి 20 ఇండ్లు ధ్వంసం కాగా వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సూరిపల్లిలో 25 గొర్రెలు మృతిచెందగా బాధితులను ఆదుకుంటామని తెలిపారు. నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని రైతులు అధైర్యపడకుండా ఉండాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ఆర్డీవో ఈ సమావేశంలో పాల్గొన్నారు.




# నష్టపోయిన రైతంగాన్ని ఆదుకునే భాధ్యత ప్రభుత్వానిదే

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్ట పరిహారం చెల్లించాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతోనే నష్టపోయిన రైతులను నిండా ముంచిన తుఫాను నష్టపోయిన రైతులలో ధైర్యం నింపనడానికి కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. ఈ ప్రభుత్వం మార్క్ ఫెడ్, సీసీఐ కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతోనే రైతులు పంటలను కోతకు వచ్చిన కూడా చెలలో ఉండటం వాళ్ల తుఫాను ప్రభావంతో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయి. దీనికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలి. అసమర్ధ పాలనలో అనేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పంట నష్టపోయిన రైతును రెండు సార్లు స్వయానా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయానా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు ధైర్యం నింపి ఎకరాకు 10000 పది వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన పంటలను నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరు మండలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపి భరోసా కల్పించారు. క్రాప్ బుకింగ్ పోర్టల్ లో నమోదు చేసిన పంటల ప్రకారంగా రైతాంగానికి ప్రతి ఎకరాకు 25000 ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా అకాల వర్షాలతో పంటలు నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారాన్ని అందించలేదు. నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

# ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఏఐటియుసి 105 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గొంపెల్లి మునీశ్వర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ ఒక సముద్రం లాంటిది భారతదేశంలో ఎలాంటి సంఘాలు లేనప్పుడు ఏఐటియుసి 1920 అక్టోబర్ 31వ రోజున బొంబాయి నగరంలో బాలగంగాధర్ తిలక్ నెహ్రూ లాంటి ఎందరో ఈ సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. ఎర్రజెండా కార్మికుల అండ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం ఏకైక సంఘం ఏఐటియుసి అని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టర్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హమాలీ కార్మికులకు ప్రమాదము జరిగినప్పుడు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషన్ ఇవ్వాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కార్మికుడు ఉద్యోగ విరమణ 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచాలి అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనములను వెంటనే చెల్లించాలి ఆర్టిసి కార్మికుల కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలన్నారు. ఆటో కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని నెలకు 12 వేల రూపాయలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని లేనిచే ప్రతి కార్మికుడు ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధంగా ఉంటూ రేపటి 30 అక్టోబర్ 2025 శుక్రవారం సివిల్ సప్లై గోదాం ప్రాంగణం లో జరుగు105వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కిషోర్ కుమార్ వీరస్వామి, అయిలయ్య, రమేష్, సతీష్, మల్లయ్య, కనకమల్లు, లక్ష్మయ్య, నాగులు, సారంగం, రవి, సాయికుమార్, సోమయ్య తదితరులు




# దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్ట పరిహారం అందించాలి

**-తడుక వినయ్ గౌడ్**

నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట,వెన్ను దశలో ఉండి మొంథా తుఫాన్ తో ఈదరగాలను గేయడంతోపాటు వర్షం పడడంతో పంట నేలకొరిగి కంకులు నీటిలో మునిగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా దిగుబడి తగ్గడంతోపాటు ఖర్చులు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తుపాను గురించి సకాలంలో హెచ్చరికలు చేయడంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయకపోవడంతోనే భారీగా అనేక రకాల పంట నష్టం జరిగిందన్నారు. పెనుగాలుల కారణంగా పంటలు భారీగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.తక్షణమే పంట నష్టం గురించి అంచనా వేసేందుకు వ్యవసాయ,రెవెన్యూ శాఖల అధికారులతో బృందాలను వేసి,పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాను రూపొందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎకరాకు వరికి రూ.25 వేలు,మొక్కజొన్న , పత్తి వంటి పంటలకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం రైతులను,కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో అన్నదాతలకు అండగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి,మండల కార్యదర్శి బూర కృష్ణ, మండల నాయకులు వల్లే పర్వాతలు,బోట్ల ప్రతాప్,నాగిరెడ్డి రాజిరెడ్డి,బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి, నాగపూరి సాగర్,కొలిపాక దేవేందర్ పార్టీ నాయకులు కొనుకటి మధుకర్,చెంచు వినయ్ పాల్గొన్నారు.

# సర్వే చేపట్టి నివేధికలు సిద్ధం చేయాలి

**-అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త

జరిగిన పంట నష్టంపై అధికారులు తక్షణమే సర్వే చేపట్టి నివేదికలు సిద్ధం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మొంథా తుఫాన్‌తో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో మండల కేంద్రం చెన్నారావుపేటలో ఎమ్మెల్యే గురువారం సంబంధిత అధికారులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ తుఫానుతో పెద్ద ఎత్తున పంటలు కోల్పోయి రైతులు నష్టపోయారన్నారు. దీనిపై సంబంధిత వ్యవసాయ రెవిన్యూ శాఖలు అప్రమత్తమై సర్వేను వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి సిబ్బంది జరిగిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు. పంటలతో పాటు ఇండ్లు కోల్పోయిన బాధితుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అవసరమైతే డ్రోన్ కెమెరాల ద్వారా వివరాలు తీసుకోవాలన్నారు. దీనిపై అధికారులు ఏమాత్రం జాప్యం లేకుండా అప్రమత్తమై సర్వే పూర్తి చేయాలన్నారు. అలాగే పంటలు, ఇండ్లు విద్యుత్ వ్యవస్థ రోడ్లు దెబ్బతిన్నందున పూర్తి వివరాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, తహసీల్దార్ అబీద్‌అలీ, ఎంపిడివో వెంకటసాయిశివానంద్, మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, సొసైటి డైరెక్టర్లు కొరె కుమారస్వామి, చీర అశోక్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో జరిగిన వివాహాది శుభకార్యాలల్లో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి... మహాముత్తారం మండలం, మీనాజీ పేట గ్రామ వాస్తవ్యులు వెల్మరెడ్డి దేవేందర్ రెడ్డి సోదరుడి కుమారుడి వివాహం.... భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ వాస్తవ్యులు గోవిందుల చంద్రకళ తిరుపతి కుమార్తె వివాహం..... 14వ వార్డు జంగేడు వాస్తవ్యులు మాకోటి వసంత ఓదెలు యాదవ్



కుమారుడి వివాహ హాల్దీ ఫంక్షన్ కార్యక్రమంలో.... చిట్యాల మండలం, ఒడితల గ్రామ వాస్తవ్యులు విడిదినేని విజయ శంకరయ్య కుమారుడి వివాహం.... నైన్పాక గ్రామ వాస్తవ్యులు మ్యాకల పద్మ కొండల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో.... మొగుళ్ళపల్లి మండలం, ఇస్సీపేట గ్రామ వాస్తవ్యులు ఎరుకల కొమురమ్మ ఇంద్రారెడ్డి కుమారుడి వివాహం..వారి వెంట ఆయా మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి 2కే రన్‌ను విజయవంతం చేయాలి

**-కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్**

**-కాటారం జీపి నుండి బొప్పారం రూట్‌లో 2కే రన్**

కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని కాటారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు 2కే రన్ నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. కావున కాటారం మండలంలోని అన్ని గ్రామాల యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికన విజయవంతం చేయాలని కోరారు. సమయం ఉదయం 6గంటలకు కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి బొప్పారం రూట్‌లో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతకు గుర్తుగా జరుపుకునే కార్యక్రమలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమానికి హాజరై దేశ ఏకతా స్ఫూర్తిని మరింత బలపరచాలని కోరారు.

## నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి**

రేగొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త :



మెంతా తుఫాన్ వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రేగొండ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరుకాలం కష్టపడి పండించిన పత్తి చేతికొచ్చే దశలో ముంతా తుఫాన్ వచ్చి మొత్తం నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి సుమారు లక్ష రూపాయల నుండి లక్ష 50వేల రూపాయల వరకు రైతులు నష్టపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షానికి మెత్తబడి నల్లబడ్డ పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. నష్ట నివారణ అంచన వేసి రెవెన్యూ, వ్యవసాయ అధికారులు జిల్లా కలెక్టర్, ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

**ఇన్ ఛార్జ్ డి డబ్ల్యు ఓ మల్లేశ్వరి**

చిట్యాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త;



అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలని ఇంచార్జ్ డి డబ్ల్యు ఓ మల్లేశ్వరి అన్నారు. మండలంలోని నైన్ పాక సెక్టార్ సమావేశం ఒడితల లక్ష్మి ్మ కేంద్రంలో గురువారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి హాజరై మాట్లాడారు. అంగన్ వాడి టీచర్లు కేంద్రాలలో మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలను పిల్లలకు, ఆటపాట, కథ కథనం, ప్రకారం వివరించాలని తెలిపారు. ఆన్లైన్ వర్కులను అప్డేట్ చేయాలని , కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులను రిజిస్ట్రేషన్ చేసినా అనంతరం, పౌష్టికాహారాన్ని ఇవ్వాలని సూచించారు. అనంతరం ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన చేశారు. సమావేశంలో అంగన్ వాడి టీచర్లు సుజాత, లక్ష్మి ్మ, ఉమాదేవి లతో పాటు 25 మంది టీచర్లు, బాలింతలు పాల్గొన్నారు.

## కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

**భూపాలపల్లి ఆర్డీవో రవి**

**గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**

భూపాలపల్లి,(గణపురం), అక్టోబర్ 30, ప్రభాతవార్త



కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు శిల్ప సంపద ఎంతో అద్భుతమని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని కోటగుళ్ళు ఆలయం రామప్పను పోలిన విధంగా ఉందన్నారు. మరోసారి ఆలయాన్ని సందర్శిస్తానని ఈ సందర్భంగా అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు న్నారు.

## కమ్యూనిటీ హాలును కోర్టుకు ఇస్తే అడ్డుకుంటాం

భూపాలపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

సింగరేణి కమ్యూనిటీ హాల్ కోర్టుకు ఇస్తే ఊరుకునేది లేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య అన్నారు. గురువారం ఎస్ ఓ టు జి ఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పిల్లల పెండ్లి చేద్దామన్న మరియు ఇతర ఏ పంక్షన్ అయినా కార్మికులకు పంక్షన్ హాల్ లేక ప్రయివేట్ పంక్షన్ హాల్ కు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు అధికారులకు మరియు రాజకీయ నాయకులకు కనపడుట లేదా కోర్ట్ కు గాని ఇతర ప్రభుత్వ సంస్థలకు గాని ఇస్తే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అడ్డు కుంటుందని కార్మికులకు అన్యాయం జరుగుతే ఊరుకుండేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్**

చిట్యాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త:





వరుస గా కురుస్తున్న వర్షాలతో పాటు మొంథా అల్పపీడనం తో వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు తమ పంటలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని, పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఇక్కడ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో వర్షాలతో తడిసి ముద్ద అయ్యాయని అన్నారు. ప్రధానంగా మండల వ్యాప్తంగా పత్తి పంటలు తీవ్రస్థాయిలో నష్టపోయాయని పేర్కొన్నారు. ఎకరాకు 12 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటలు వర్షాల కారణంగా ఎకరాకు ఐదు క్వింటాళ్ళు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వరి పంటలు చేతికందే సమయంలో నేల వాలి నీళ్లలో పడి దర్శనమిస్తున్నాయని తెలిపారు. పెట్టిన పెట్టుబడులు రాక రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూసే దుస్థితి నెలకొందని అన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులకు, సాగు చేసిన పంటలు మరిన్ని అప్పుల్లోకి నెట్టాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే చేసి నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని రవీందర్ డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన పంటలకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని ఆయన కోరారు. లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ నాయకుల వినూత్న నిరసన.**

చిట్యాల, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



పెండింగ్ లో ఉన్న, స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ నాయకులు చాయి, కూరగాయలు, మెకానిక్ పనులు చేస్తూ వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ లు అందక యాజమాన్యాల ఒత్తిడికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న 8300 కోట్ల బకాయిలు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి అజయ్, నాయకులు కృష్ణ , శశివర్ధన్, అనూప్ , జస్వంత్, అజయ్, రజనీకాంత్, పాల్గొన్నారు.

# ఉద్యోగులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ప్రధాన కార్యస్థానంలోనే ఉంటూ పరిస్థితిని సమిక్షించి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలసి కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన ధాన్యాన్ని వర్షాల కారణంగా తడువకుండా ఉండేందుకు తగిన సంరక్షణ చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ప్రవహించే మున్నేరు, ఆకేరు, పాలేరు తదితర చెరువులు, కుంటలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నీటి సామర్థ్యాన్ని తనిఖీ చేసి ఎలాంటి నష్ట నివారణ చర్యలు లేకుండా ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత భవనాలను గుర్తించి అవసరమైతే ఇతర ప్రదేశాలు తరలించాలన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, రోడ్లుభవనాలు తదితర శాఖల సమన్వయంతో కలసి సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు 7995074803కు ఇప్పటి వరకు 7ఫోన్‌కాల్స్ వచ్చాయని వాటి పరిష్కారం నిమిత్తం సంబందిత విభాగాల సిబ్బందికి పంపి సమస్యను పరిష్కారం చేశామన్నారు. వరదల కారణంగా ఇప్పటి వరకు నష్టపోయిన పంట, ఆస్తి, ప్రాణ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబందిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రిక ఆవిష్కరణ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో నవంబర్ నెలలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు సంబందించిన కరపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ జన విజ్ఞాన వేధిక ఆద్వర్యంలో విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ విజ్ఞానాన్ని అంతర్గతంగా దాగి ఉన్న మెధోసంపత్తిని వెలికితీయవచ్చున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించే విధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు సాహితి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, ఆగుర్తి సురేష్, మంగపతిరావు, బ్రహ్మం, యాకయ్య, నవీన్, అప్పారావు, శంకర్, బాలాజీ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



నేటి యువత డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి మాట్లాడుతూ తెలంగాణ టీప్రైడ్ స్కీం ద్వారా జిల్లాలోని షెడ్యుల్ ట్రైబ్ కింద 16మందికి రూ.52.50లక్షలు, షెడ్యుల్ క్యాస్ట్ ముగ్గురు ఎస్సీలకు రూ.8లక్షలు మొత్తంగా 60.50లక్షల నిధుల కేటాయింపు కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు 19మంది ఎస్సీ, ఎస్టి లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఐపాస్ ద్వారా 39యూనిట్లకు 72కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయని, రైస్‌మిల్స్ స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలుకై జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జి.ఎం ఎస్ శ్రీమన్నారాయణరెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాంనాయక్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ యాదగిరి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, విద్యుత్ ఏడిఏ తదితరులు పాల్గొన్నారు.

## వరదలో కొట్టుకపోయిన వ్యక్తి మృతి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో అందులో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన పురుగుజ్జు సంపత్(25) బుధవారం తన ఇంటికి వచ్చిన మేనత్తను తొలిరావడానికి గురమెళ్ల వెళ్లాడు. తిరిగి వెళ్తున్న క్రమంలో కంబాలపల్లి చెరువు నుండి వచ్చే వాగు పొంగిపొర్లుతుండగా అది దాటడానికి ప్రయత్నించి ద్విచక్ర వాహనంతో సహా వాగులో కొట్టుకపోయాడు. గురువారం పోలీస్ సిబ్బంది వెతకగా సంపత్ మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## మౌలా పార్థివదేహానికి బిఆర్ఎస్ నాయకుల నివాళులు

బయ్యారం,అక్టోబర్30,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని ముస్తఫానగర్‌కు చెందిన ఎస్.కె మౌలా(60) ఉపాద్యాయుడు గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్ మౌలా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సత్యనారాయణ, మురళీకృష్ణ, లక్ష్మణ్‌నాయక్, వెంకన్న, శ్రీను, జగన్, ఉదయ్, గంట రాము, దాసరి రాము, దేవోజి, వీరన్న, వీరబాబు, మహేష్, హరీష్, సునిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంటను పరిశీలించిన ఏవో తిరుపతిరెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్30,ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో కురిసిన భారి వర్షానికి పంటలన్ని నీట మునిగాయి. గురువారం జిల్లాలోని ఏటిగడ్డతండాలో మున్నేరు పరివాహాక ప్రాంతంలో మునిగిన వరిపంటను రైతులతో కలసి మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో సుమారు 850ఏకరాల్లో కొతకు వచ్చిన వరిపంట నీటిలో మునిగిందన్నారు. అదేవిధంగా పత్తి, మిరప, మొక్కజోన్న పంటలకు కూడా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. నష్టాన్ని నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ పరిశీలనలో ఏవో వెంట రైతులు ఉన్నారు.



## పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గార్ల,అక్టోబర్30,ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటను ఎలాంటి షరతుల్లేకుండా గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, పత్తి, మొక్కజోన్నతో పాటు సోయాబీన్ పంటలు మార్కెట్‌కు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాలు మందకొడిగా ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. ఈ సారి ధాన్యం ఉత్పత్తి సుమారు 149లక్షల టన్నులు ఉండోచ్చని ముందుగానే అంచనా వేసినప్పటికీ కేవలలం 75లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం బాధాకరం అన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం మద్ధతు ధరకు కొనుగోలు చేయాలని, అలాగే వరిపంటకు బోనస్ చెల్లించాలని, అలాగే పంటను ఖరీదు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ దృష్ట్యా తేమశాతాన్ని 8నుండి 15వరకు సడలించాలన్నారు. అధనంగా మరో 183కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా మొక్కజోన్న పంటను కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ సంస్థ నత్తనడకను ఉందన్నారు. తుఫాన్ ప్రభావంతో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. మొక్కలకు క్వింటాకు రూ.2928, పత్తికి రూ.10075, వరికి రూ.2389 మద్ధతు ధర చెల్లించాలన్నారు. సక్రు, వీరభద్రం, మాన్య, మల్లేశం, రవి, గణేష్, భద్రాజి, మనోహర్, మాధవరావు, మంగ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎకరాకు 50 వేలు పంట నష్టపరిహారం అందించాలి

**ఎంఎంసి మాజీ వైస్ చైర్మన్ కశిర బోయిన విజయ్ యాదవ్ డిమాండ్**

*ఇనుగుర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త*



మండలంలో ఇటీవల కురిసిన వర్షానికి మండల వ్యాప్తంగా వరి పత్తి పంటలు దెబ్బతిన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తొర్రూర్ ఎంఎంసి మాజీ వైస్ చైర్మన్ కశిర బోయిన విజయ్ యాదవ్ అన్నారు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నీట మునిగి మొలకెత్తుతున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వ్యవచీసాయ అధికారులతో సర్వేలు చేపించి నీట మునిగిన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు రైతులకు వెంటనే నష్టపరిహారం అందించకపోతే జిల్లా మండల వ్యాప్తంగా రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## కౌలు రైతులను గుర్తించి ఆదుకోండి

*ఇనుగుర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త*

ప్రభుత్వాలు మారిన కౌలు రైతులను గుర్తించడం లేదని మండలంలోని పలువురు కౌలు రైతులు వాపోతున్నారు అప్పులు తెచ్చి కౌలుకు తీసుకొని



వ్యవసాయం చేస్తున్నామని తీరా పంట చేతికి వచ్చే సమయానికే మొంథా తుఫాన్ తో వరి పంట మొత్తం నేలకొరిగిందని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కౌలు రైతు గుండ్ల నర్స య్య ఆవేదన వ్యక్తం చేశారు రెండు ఎకరాల వరి పొలం కౌలుకు తీసుకున్నానని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా నేలవారిందని ఇప్పుడున్న పరిస్థితులలో పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని పైగా కౌలు డబ్బుల కోసం మళ్లీ అప్పుల కోసం ప్రయత్నించాల్సి వస్తుందని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు 20 వేల ఆర్థిక సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏవో

*ఇనుగుర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త*

వరి పంట గింజ గట్టి పడే దశ కోత దశలో ఉండటం వల్ల కింద పడిపోవచ్చు అని వరిపైరు నేల వాలితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలని మండల ఏవో భూక్య మహేందర్ రైతులకు సూచించారు మొంథా తుఫాన్ ప్రభావం వలన కలిగిన అపార నష్టాన్ని అంచనా వేసేందుకు మండలంలోని పలు గ్రామాలలో గురువారం పర్యటించారు మండల వ్యాప్తంగా దాదాపు వరి పంట 6 వందల ఎకరాలు పత్తి మిగతా పంటలు 100 ఎకరాలు వరకు పంట నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేశామని ఏవో తెలిపారు అలాగే నేలకు వరిగిన వరి పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలని ధాన్యం మొలకెత్తకుండా 5 శాతం సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయాలని మరియు పత్తి తీతను వాయిదా వేసుకోవాలని ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలని అధిక తేమ వల్ల కాయలు కుళ్ళిపోయి రంగు మారి నాణ్యత దెబ్బతింటుందని దీని నివారణకు ప్రోపికోనాజోల్ 200 మిల్లీలీటర్లను ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు వారి వెంట ఏ ఈ ఓ భాస్కర్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



## పంటలు పరిశీలన

*నరసింహుల పేట అక్టోబర్ 30 ప్రభాతవార్త*

మండలంలోని గత బుధవారం కురిసిన అకాల వర్షంతో మండలంలో నష్టపోయిన పంట పొలాలను గురువారం మండలంలోని ముంగిమడుగు



జయపురం రామన్నగూడెం గ్రామాలలో పడమటి గూడెం గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి పత్తి మొక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని నష్టపోయిన పంటల వివరాలను పరిశీలించి అట్టి నివేదికను జిల్లా అధికారులకు నష్ట పంట వివరాలను తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## వరద ప్రభావం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి ఆర్డిఓ గణేష్

*నరసింహుల పేట అక్టోబర్ 30 ప్రభాతవార్త*

బుధవారం కురిసిన అకాల వర్షం పట్ల మండలంలోని కౌసల్య దేవి పల్లి ఆఖీరువాగు పొంగి పొర్లిపోవడంతో వరద ప్రభావాన్ని గురువారం ఆర్డిఓ గణేష్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ వరద ప్రభావంతో



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ఎల్లప్పుడు గ్రామాలలో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వరద ప్రభావం అంచనాలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే సహాయ సహకారం అందించాలని సిబ్బందికి సూచించారు ఆర్డిఓ వెంట తహసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో యాకయ్య పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై సురేష్

*నరసింహుల పేట అక్టోబర్ 30 ప్రభాతవార్త*



తుఫాన్ ప్రభావంతో మండలంలోని అన్ని చెరువులు కుంటలు ఆఖేరువాక ప్రాంతం నిండా నీటితో మునిగి ఉండడంతో ప్రజలు ఎవరు కూడా బయటికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు గురువారం మండలంలోని కౌసల్యదేవపల్లి ఆకేరు పై నుండి వస్తున్న వరద ప్రభావాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరం ఉంటే తప్ప బయటకి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*గార్ల,అక్టోబర్30,ప్రభాతవార్త:*

తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పంటనష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ కోరారు. గురువారం సిపిఐ రైతుసంఘం బృందంతో కలసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు తుఫాన్ ప్రభావంతో పంట నీటమునుగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన పత్తిని సిసిఐ ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే అధికార యంత్రాంగాన్ని పంపించి రైతులకు పూర్తిస్థాయిలో పంట నష్టపరిహారాన్ని అందించేలా చూడాలన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వమే కౌలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో జంపాల వెంకన్న, రాగం రమేష్, నర్సింహరావు, జనార్ధన్, వెంకన్న, సత్యం, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మొంథ్యా తుఫాన్ దెబ్బకు రైతాంగం విలవిల

*నెల్లికుదురు,అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండలంలో కురిసిన మొంథ్యా తుఫాన్ దెబ్బకు రైతాంగం చేతికాడికొచ్చిన పంటలు నీటిలో మునిగడంతోపాటు నేలపై పడిపోవడంతో రైతులు చేసేదెమీ లేక దిక్కుతోచని స్దితిలో కొట్టుమిట్లా డుతున్నారు .బుధవారం మండలంలో ఎడతెరిపిలేకుండా దారాలంగా వర్షం పడటంతో



చెరువులోకి నీరు చేరి చెరువులు మత్తలు పోస్తున్నాయి.ప్రస్తుతం వరిపంట కోసే దశలో వరిచేన్లు ఉండటంతో ప్రస్తుతం వరిపంటకు నీరు అవసరం లేదనే సమయానికి అకాల బారీ వర్షం పడటంతో నీటిలో పంటలు పోలాలు మునిగిపోయాయని కొందరు రైతులు,తీరా రేపుమాపొ వరి కోద్దామనుకునే సమయానికి వచ్చిన ఈ అకాల భారీ వర్షానికి పండిన పంట నేలపాలు కావడంతో నిండా మునిగామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్ మాట్లాడుతూ....వరి పంటతోపాటు పత్తి,మిర్చి, మొక్కజొన్న పంటల రైతుల తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

*పరకాల అక్టోబర్ 30 (ప్రభాత వార్త)*

మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.గురువారం నడికుడ మండలం ముస్తాలపల్లి గ్రామం దర్గా, దామెర మండలం పసరగొండ, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, పత్తి పంటలను రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధపడుతున్నారని,నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తుఫాను తాకిడికి రైతన్న విలవిల

### వాగులు, కాలువల ఉగ్రరూపం
### వందల ఎకరాల వరి ముంపుకు గురి
### దెబ్బతిన్న పత్తి, మిర్చి పంటలు
### విద్యుత్ లేక అంధకారంలో ఉండిపోయిన గ్రామాలు

*గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మొంథా తుఫాన్ రైతన్నలకు కన్నీరు మిగిల్చింది. తుఫాన్ కారణంగా ఒక రోజంతా ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షానాకి వాగులు, కాలువలు పొంగి ప్రవహించడంతో వందల ఎకరాల్లో వరి పంట ముంపుకు గురైంది. మరికొన్ని వందల ఎకరాల వరి పంట క్షేత్రాల్లోనే నేలకొరిగింది. కొన్ని చోట్ల రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వరదనీటిలో కొట్టుకుపోయింది. పెద్ద మొత్తంలో పత్తి పంట దెబ్బతిన్నది. మూడు మాసాలుగా కష్టపడి సాగు చేసిన వరి తీరా కోతకొచ్చిన సమయంలో సంభవించిన తుఫాన్‌తో నష్టపోవడంతో రైతు కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్నాయి. నేలకొరిగిన, ముంపుకు గురైన పంటను చూసుకొని రైతులు బోరున విలపిస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా దాదాపు 24 గంటల పాటు ఏధాటిగా బలమైన గాలులతో పాటు



కురిసిన వర్షం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. మండలంలో బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షం 22.5 సెం.మీ.గా నమోదైంది. కారు మబ్బులు కమ్ముకొని కురిసిన భారీ వర్షానికి పాకాలవాగు ఉధృతంగా ప్రవహించగా మండలంలోని ఆ వాగు పరివాహక ప్రాంతంలో సాగు చేస్తున్న వరి పంట రెండువైపులా ముంపుకు గురైంది. అటు కేశవపట్నం మొదలుకొని ఇటు లక్ష్మీపురం వరకు సుమారు వెయ్యి ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నట్లు సమాచారం. ఇదే కాకుండా పలు గ్రామాల్లో పొట్ట దశ నుండి గింజ దశ వరకు ఉన్న వరిపొలాలు చాలా చోట్ల గాలివానకు నెలకొరిగాయి. పాకాల వాగు ఉధృతి కారణంగా గూడూరు వద్ద బుధవారం మధ్యాహ్నం నుండే వాగు వంతెనపై నుండి పొంగి ప్రవహించగా గురువారం రాత్రి వరకు కూడా అదే పరిస్థితి కొనసాగింది. దీంతో గూడూరు-కేసముద్రం, నెక్కొండల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఇక వర్షం కారణంగా రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాకు మండలంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరమ్మతుల అనంతరం గురువారం మధ్యాహ్నం సమయానికి సరఫరా పునరుద్దరించారు. ఇదిలా ఉండగా వర్షం కారణంగా మండలంలో పంట నష్టం అంచనా వివరాలను మండల వ్యవసాయాధికారి వెల్లడించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం పలు గ్రామాల్లో 980 ఎకరాల్లో వరి, 190 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం జరిగినట్లు తెలిపారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఎఓ మాలిక్ తెలిపారు.





## ట్రస్మా జిల్లా అధ్యక్షునికిసన్మానం

*కేసముద్రం, అక్టోబర్ 30, ప్రభాతవా*

మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కేసముద్రం వివేకవర్ధిని విద్యా సంస్థల అధిపతి చిర్ర యాకాంతం గౌడ్‌ను డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు గండు వ ు ర ళి, ప్ర ధా న కార్యదర్శి చేపూరి రవి, ఉపాధ్యక్షులు సొల్లేటి వెంకన్న, బోధు ప్రవీణ్, కోశాధికారి మాశెట్టి రాంబాబు, పిఇటి వినోద్, రఘు పాల్గొన్నారు.



## వరద నీటితో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిపివేత

*గార్ల,అక్టోబర్30,ప్రభాతవార్త:*

తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఎగువ భాగం నుండి పాఖాల చెక్‌డ్యాంకు భారీగా వరదనీరు చేరడంతో గార్ల-సత్య నారాయణ పురం ప్రాంతాలకు రాకపోకలు నిలిపివేసినట్లు తహాశీల్దారు శారధ తెలిపారు. గురువారం పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్‌తో కలసి చెక్‌డ్యాం పరివాహక ప్రాంతాలను పరిశీలించి ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డుగా పెట్టి రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. వరదలు తగ్గేవరకు వాహనదారులు ప్రత్యమ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివోఏ దీపక్, పంచాయతీ సిబ్బంది దాస్ తదితరులు ఉన్నారు.



## ఈదుకుంటూ వెళ్లి విద్యుత్‌ను పునరుద్ధరించిన విద్యుత్ సిబ్బంది

### -విద్యుత్ సిబ్బంది సాహసాన్ని అభినందించిన గ్రామస్థులు

*గార్ల,అక్టోబర్30,ప్రభాతవార్త:*

తుఫాన్ ప్రభావంతో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని మద్దివంచ గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గురువారం విద్యుత్ సిబ్బంది యేటిలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్‌ను పునరుద్ధరించినట్లు ఏఈ మహేంద్రబాబు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఎగువ నుండి వచ్చిన వరదతో విద్యుత్ వైర్లు కొట్టుకపోవడంతో విద్యుత్ ఏఈ ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది సహసించి ఈదుకుంటూ వెళ్లి మద్దివంచ గ్రామానికి గుండ్రాతిమడుగు గ్రామం నుండి విద్యుత్ సరఫరాను పునరుద్దరణ చేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్‌ను పునరుద్దరించిన విద్యుత్ సిబ్బందిని గ్రామస్థులు అభినందిస్తున్నారు.






## గోడ కూలి వృద్ధురాలు మృతి

*గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

వర్షం కారణంగా ఇంటి గోడ కూలి ఒక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని గాజులగట్టు గ్రామంలో జరిగింది. వివరాలిలా



ఉన్నాయి. గ్రామానికి చెందిన కోల రామక్క (80) అనే వృద్ధురాలు బుధవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వర్షానికి నానిన గోడ కూలింది. కూలిన గోడ ఆమెపై పడడంతో మృతి చెందింది. తెల్లవారి ఈ విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పంచనామా నిర్వహించారు. గూడూరులోని పోస్టుమార్టం గది వాగు ప్రవాహంలో మునిగిపోగా రామక్క మృతదేహానికి అదే గ్రామంలో పోస్టుమార్టం నిర్వహించారు.

## గూడూరును సందర్శించిన ఎన్పీడిసిఎల్ సిఎండి

*గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

తుఫాన్ కారణంగా విద్యుత్‌లైన్లకు సంభవించిన నష్టం నేపథ్యంలో



ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి గురువారం గూడూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్షం వల్ల విద్యుత్ లైన్లకు జరిగిన నష్టం, విద్యుత్ సరఫరాలో చోటు చేసుకున్న తీవ్ర అంతరాయం గురించి స్థానిక విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన మరమ్మతుల పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునురుద్దరించాలని కోరారు. ఆయన వెంట ఎస్ఇ విజేంద్రరెడ్డి, డిఇ హీరాలాల్ ఉన్నారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు అధికారులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్లను కూడా సందర్శించి పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో ఎడి కవిత, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 9న రాసూరి యాకన్న స్థూపావిష్కరణ

*గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలంలోని మచ్చర్ల గ్రామంలో నవంబర్ 9న రాసూరి యాకన్న స్థూపాన్ని ఆవిష్కరించనున్నట్లు సబ్‌డివిజన్ నాయకుడు జోగర రణధీర్ తెలిపారు. గ్రామంలో బస్టాండ్ సెంటర్‌లో ఈ స్థూపావిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్థూపావిష్కరణ కార్యక్రమం తొలుత నవంబర్ 3న చేయాలని నిర్ణయించినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల దానిని 9కి వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభను కూడా నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దెత్తున తరలివచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

**సీఎం రేవంత్ రెడ్డి**
**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**
**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
**మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**
**ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు**
**24బై7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం వీడియో కాన్ఫరెన్స్**



**హనుమకొండ బ్యూరో, అక్టోబర్ 30:**

ప్రభాత వార్త.మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు...

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ**

తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

లోలెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు...

**దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ**

వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. ..

**ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ**

మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం..!

**- పేరుకపోతున్న చెత్తాచెదారం**



**బచ్చన్నపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :**

పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. గ్రామాల్లో సర్పంచులు లేకపోవటంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి గడ్డి ఏపుగా పెరిగి దోమల ఉధృతి చెంది గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పలు గ్రామాల్లో పలువురికి డెంగ్యూలక్షణాలు కనిపించడంతో కనిపించడంతో వైద్యసిబ్బంది నామమాత్రంగా మూడు గ్రామాల్లో దోమల ఉధృతిని తగ్గించేందుకు దోమల మందు పిచికారి చేయించారు.

**- నిధులు లేక ఇబ్బందులు..:**

మండలంలో 26 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 5గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సి న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. సిబ్బంది జీతాలు రెండు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయి. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నెలల తరబడి మినరల్ వాటర్ ప్లాంట్లు పనిచేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది.

**- పంచాయతీ కార్యదర్శులపైనే భారం..:**

26గ్రామ పంచాయతీలు ఉండగా కార్యదర్శులే గ్రామాల్లో అత్యవసర సేవలకు ఖర్చు పెడుతున్నారు. పంచాయతీలకు నెలనెల వచ్చే కేంద్రం నిధులు కూడా నిలిచిపోవడంతో ఇబ్బందిపడుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రత్యేక అధికారితో పాటు, గ్రామాల ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- అధ్వాన్నంగా డంపింగ్యార్డులు..:**

రోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని, ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్క అధికారి ఫీల్డ్‌లో ఉండాల్సిందే

**-ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మొంథు తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్క అధికారి ఫీల్డ్‌లో ఉండి ఎలాంటి నష్టం జరుగకుం డా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం సచివాలయం నుండి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మహబూబాబాద్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండలస్థాయి అధికారిని నియమించాలని, అవసరమైన చోట ధాన్యాన్ని దగ్గర్లోని ఫంక్షన్ హాల్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం వద్ద పరిస్థితిపై ఎప్పటికప్పుడు కలెక్టర్‌కు నివేదికలు అందజేయాలన్నారు. నివేదిక ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పి సంయుక్తంగా మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ట్రాఫిక్‌ను ప్రక్కకు మలపాలన్నారు. చెరువులు, వాగులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద పరిస్థితులను గుర్తించి స్థానికులకు ముందుగానే అలెర్ట్ చేయాలన్నారు. అన్ని విభాగాలు సంయుక్తంగా పనిచేయాలని ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.

# పెను తుఫానుతో పంటలకు అపార నష్టం

-పొంగిన వాగులు, వంకలు

-విరిగిన విద్యుత్ స్థంబాలు

-రాకపోకలకు అంతరాయం

-పాపయ్యపేట రహదారికి పడిన గండి





చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ముందెన్నడు లేని విధంగా కురిసిన పెను తుఫానుతో పంటలు భారీగా దెబ్బతిన్నాయి. మండలంలో ఎక్కడ చూసినా అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఆరుగాలం కష్టపడి



సాగు చేసిన వరి పంట చేతికి వచ్చే దశలోనే ఇలా ప్రకృతి పగపట్టడంతో రైతులు పీకల లోతు నష్టాల్లో కూరుకుపోయారు. మరోపక్షం రోజుల్లో వరి పంటలు కోయాల్సిన సమయంలో ఇలా నేలకొరిగి నీటి ముంపుకు గురయ్యాయి. వీటితో పాటే పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కాగా తాము రెండు ఎకరాల్లో వేసిన వంట పొలం ఎకరం పత్తిచేను పూర్తిగా పాడైపోయిందని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన రైతు ఎలుగాల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన బాధిత రైతులు అరుకాల సారయ్య, కాట రాజయ్య, బుర్క హుమ్లా, బోడ రాజు, చిప్ప సాంబయ్య, చిప్ప లక్ష్మయ్య, జక్క సాయిలు, బొమ్మెరబోయిన రమ, చిప్ప అనురాధ, బూరుగు కేశవులు వేడుకున్నారు.

-పొంగిన వాగులు రాకపోకలకు అంతరాయం....

కాగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన పెను తుఫానుతో మండలంలో పొంగి ప్రవహించాయి. అన్ని గ్రామాలు నీటి ముంపుకు గురయ్యాయి. ముగ్దుంపురం మత్తడి వరద నీరు లోలెవల్ వంతెనపై నుండి వెళ్లడంతో నర్సంపేట నెక్కొండ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కోనాపురం, లింగాపురం మీదుగా గిర్నిబావి నుండి నర్సంపేటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే నెక్కొండ మార్గంలో అమీన్‌పేట వద్ద వాగు ప్రవహించడంతో ఆమార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

-విరిగిన విద్యుత్ స్థంబాలు...

పెనుతుఫానుతో మండలంలో విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో తీగలు చెట్లు పడటంతో స్థంబాలు నెలకొరిగాయి. దీంతో బుధవారం రాత్రి గ్రామాలు చీకట్లోనే ఉండిపోయారు. అయినప్పటికి విద్యుత్ యంత్రాంగం విద్యుత్ పునరుద్దరణ పనులు వేగవంతంగా చేపట్టారు.

-పాపయ్యపేట రహదారికి పడిన గండి....

కాగా తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట గ్రామాల మధ్య ప్రధాన రహదారికి గండి పడటంతో ఈ మార్గంలోని ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఊర చెరువు వరద ఉదృతి పెరగడంతో వరద తాకిడికి గతంలో ఉన్నటువంటి రహదారి పాడైపోయింది. దీంతో సమీపంలోని పంట పొలాలు సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి. తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కాగా మండలంలోని పుల్లయ్యబోడు గ్రామ శివారు. దేస్తాతండాలో గుగులోతు అనితకు చెందిన ఇల్లు కూలినట్లు స్థానికులు తెలిపారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలి

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త

దోపిడీ,పీడన , కుల,మత,ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడుతూ భారత విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 7 వరకు గ్రామ, గ్రామాన సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు.గురువారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన అమరవీరుల స్మారక కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ దేశంలో భూస్వామ్య లక్షణాలను, పెట్టుబడిదారీ దోపిడి వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించివేసి, తాడిత, పీడిత ప్రజల రాజ్యాన్ని స్థాపించడానికి విప్లవ కమ్యూనిస్టులు 58 ఏండ్లుగా విప్లవోద్యమంలో పనిచేస్తూ, రాజ్య హింసకు భూటకపు



ఎన్కౌంటర్లకు, శత్రుదాడులకు వేలాదిమంది విప్లవ వీరులు అమరులయ్యారని గుర్తు చేశారు. 79 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న "మొంథా తుఫాన్" వలన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు, పండ్లతోటలతో పాటు ఇతర పంటలు నష్టపోయిన రైతాంగాన్ని మరియు ఇండ్లు కూలిపోయిన ప్రజలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు కార్పోరేట్ పెట్టుబడుదారుల ఆర్థిక దోపిడీకి దళారీలు గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని యువతకు విద్య ,ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మోడీ ప్రభుత్వం తన రాజకీయ అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రజల మధ్య కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ, మతోన్మాద పాసిజాన్ని పెంచి పోషిస్తున్నదని తెలిపారు. ప్రజల కోసం విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవకారులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 7 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ నాయకులు దార లింగన్న,సింగన బోయిన కట్టన్న, రాజేందర్,పాణి, బిక్షపతి,అభినవ్, శంకర్, శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నర్సంపట, అక్టోబర్ 30, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ మూలంగా కురుస్తున్న వర్షాల మూలంగా వరంగల్ జిల్లాలో, నర్సంపేట డివిజన్లో నష్టపోయిన పత్తి, మొక్కజొన్న, వరి రైతాంగాన్ని ఆదుకోవాలని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, భారీ వర్షాల మూలంగా కూలిపోయిన నిరుపేదల ఇండ్లకు ప్రభుత్వం వెంటనే ఇండ్లు మంజూరు చేసి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓకి సిపిఐ(ఎంఎల్) నర్సంపేట వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినిధి వర్గంగా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బోర్ర ఆనంద్, జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, జిల్లా నాయకులు భూమా అశోక్, బర్ల గౌరయ్య, ఈర్ల అనిల్ కుమార్, మానగాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

ఖానాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ వజీనేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు చేసి సాధారణ జలుబు, దగ్గు, స్కిన్, ఎలర్జీ ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల విపరీతమైన వర్షాలు, చలికాలం మొదలైనందువలన సాధారణంగా జలుబు, దగ్గు, జ్వరం ఎలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది .కావున జాగ్రత్తగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, ప్రతిరోజుతినే ముందు తిన్న తర్వాత బాత్రూం యూస్ చేసిన తర్వాత సబ్బుతో హ్యాండ్ వాష్ చేసుకోవాలని, రూమ్ వెచ్చగా ఉండాలనినిండైన దుస్తులను ధరించాలనిచెప్పారు. అపరిశుభ్రత వల్ల దోమలు, ఈగలు చేరుతాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు ఆరోగ్య విద్య బోధించారు. ముఖ్యంగా దోమల వల్ల మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా, ఫైలేరియా మెదడు వాపు లాంటి వ్యాధులు వస్తాయి, కాబట్టి ఆ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం, నీరు కలుషితం వల్ల టైఫాయిడ్ ,జాండీస్ వాంతులు విరేచనాలు వస్తాయని వేడి వేడిఆహారం,పరిశుభ్రమైన నీరు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత వలన ఎలాంటి వ్యాధులు దరిచేరవని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లుభాస్కర్, జ్యోతి ఆశా జ్యోతి, స్కూల్ నర్సింగ్ ఆఫీసర్ శిరీష, సిక్ లీడర్స్ పల్లవి, అక్షయ, రిషిత అక్షి త ,నందిత పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

-పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

ఖానాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మొంథా తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల పాకాల ఆయకట్టు కింద సుమారు 20000 ఎకరాల్లో పంట నెలకొరిగిందని అన్నారు. వరంగల్ జిల్లాలో అత్యధికంగా మొంథా తుఫాను ప్రభావం ఖానాపురం మండలంలో బీభత్సం సృష్టించిందని తెలిపారు. సుమారు నిన్నటి నుండి 18 గంటలుగా ఈదురు గాలులతో కురిసిన బారి వర్షానికి పంట పూర్తిగా నేలకొరిగి నీళ్లలో పడిపోయిందని తెలిపారు. మొక్కజొన్న, పత్తి పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంటలపై ఇంతవరకు సర్వే చేయించి రైతుకు ధైర్యం కల్పించాల్సిన ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాదు యూరియా దొరకక బ్లాక్ లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంట అంతత మాత్రమే పండిస్తుంటే.. నేడు భారీ వర్షాలతో రైతు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్ట సర్వే చేయించి ఎకరాకు 25వేల రూపాయల పరిహారం రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లపు శ్రీనివాస్, ఆబోతు అశోక్ యాదవ్, నీలం సాంబయ్య , దాసరి రమేష్, నామల రవి, మెరుగు సాంబయ్య, గంగాపురం రాజు, కుందనపల్లి సుధాకర్, ఉప్పు కిరణ్, కుంచం వెంకన్న కందుల శ్రీను జ్యోతుల చిన్న బిక్షం కోడూరి స్వామి, కుంచం సారయ్య, మడత బిక్షపతి రైతులు పాల్గొన్నారు.



## ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



పెను తుఫానుతో పంటలు కోల్పోయి రైతులు నష్టపోయినందున పరిహారంగా ఒక్కో ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూపాయలు 25వేలు అందివ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరిపంటలను చెన్నారావుపేట గ్రామ సమీపంలో గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, పత్తి పంటలకు భారీగా నష్టం జరిగిందన్నారు. రైతులు వరద తాకిడికి కోల్కోలేని స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే దీనిపై సమగ్ర విచారణ చేపట్టి పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఏరోజు కూడా సంతోషంగా లేరన్నారు. ప్రకృతి విలయాలకు తోడు ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో విఫలం అయిందన్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామన్నారు. మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సొసైటి చైర్మన్ మురహరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల మహేందర్‌రెడ్డి, ములుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య, బోడ మురళీనాయక్, రాజేశ్వర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సర్వే చేపట్టాలి

నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



గ్రామాలు గిరిజన తండాల్లో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టి జ్వర పీడితులను గుర్తించాలని నర్సంపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆయన అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటపురం గ్రామాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు అలాగే ప్రసవానికి ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వరదలు వస్తున్నందున సిబ్బంది జాగ్రత్తగా ఉంటూ వైద్య సేవలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అఖిల్, సిబ్బంది ప్రభ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఇటీవల నల్లబెల్లి ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శుభ నివాసను బీజేపీ నాయకులు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి, మండల కార్యదర్శి బూర కృష్ణ, మండల నాయకులు వల్లే పర్వాతలు, బోట్ల ప్రతాప్,నాగిరెడ్డి రాజిరెడ్డి,బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి, నాగపూరి సాగర్,కొలిపాక దేవేందర్ పార్టీ నాయకులు కొనుకటి మధుకర్,చెంచు వినయ్ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులతో కలిసి వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్ట ప్రాథమిక సర్వే నివేదికను, ప్రభుత్వానికి పంపి, ప్రభుత్వ ఆదేశానుసారం రైతు వారి సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని,రైతులు ఆధైర్య పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, మాజీ సొసైటీ డైరెక్టర్లు రాగం సాంబయ్య, మారబోయిన రాములు, మాజీ వార్డు సభ్యులు యడ్ల సత్తిరెడ్డి, కందుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై ఉద్యమిద్దాం

### -రేపటి బషీర్బాగ్‌లో సదస్సును విజయవంతి చేయండి

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై నిర్వహించు సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. రేపు అనగా నవంబర్ 1న శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ జరుగు జరుగు 42 శాతం బి.సి రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్ బిల్లును 9 షెడ్యూల్లో చేర్చి బిల్లును ఆమోదించాలని తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని, బీసీ సామాజిక వర్గ ప్రజలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సులు విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ అన్నారు. దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం కేవలం భౌగోళిక రాష్ట్రం కోసం మాత్రమే కాదు భౌగోళిక రాష్ట్రం స్వరాష్ట్రం ఏర్పడితే సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని అందించగల సామాజిక తెలంగాణ నిర్మాణ నికి పునాది పడుతుందని ఆశించినం వలసాధిపత్య పాలకుల నుంచి ముక్తి పొందిన తర్వాత సుపరిపాలన లో ప్రతి ఒక్కరిని విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు అందుబాటులో వస్తాయని భావించి మెజార్టీగా ఉన్న సామాజిక వర్గం ఇప్పటికీ చట్టసభలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోతున్నారని జావిద్ అన్నారు.

## మెంథా తుఫాన్ వల్ల జరిగిన అపార నష్టాని ప్రభుత్వం ఆదుకోవాలి

టేకుమట్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలలోని గ్రామంలో మెంథా తుఫాన్ వల్ల రైతులకు జరిగిన అపార నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పొన్నం భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.... కుందనపల్లి గ్రామంలోకి వాగునీరు చేరడం ద్వారా ప్రజలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని రైతులు ఆరుకాలం పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వల్ల కొన్ని వందల ఎకరాల పత్తి వరి పంటలు నేలమట్టం అయ్యాయని అన్నారు. గ్రామ నడిఒడ్డులోని పోచమ్మ గుడి వద్దకు నీరు చేరడం అంటే వాగు యొక్క ఉధృత పెరుగుతుంది. ప్రభుత్వం అధికారులు ఆలోచించి జరిగిన నష్టానికి ఊరులోని ప్రజలను అత్యవసర ఆశ్రమ శిబిరాలనుఏర్పాటు చేసి నీరు వైద్యం అందించాలన్నారు. అదేవిధంగా తుఫాన్ వల్ల సర్వం కోల్పోయిన పేద ప్రజలను రైతులను గుర్తించి వారికి సత్వరమే లబ్ధి చేకూర్చాలని లేనియెడల మండల ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలతో, రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రకాష్, ఆరకొండ సదానందం, మాడుగుల రవి, నడిగోట రమేష్, ఆనువుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే శెట్టి సదానందం డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట మండలం , మాదన్నపేట ,గ్రామంలో మొంతా తుఫాన్ వల్ల నేలమట్టమైన వరి పంటను స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతాంగం కోలుకోలేని దెబ్బ తగిలిందని మొన్నటిదాకా పంటలను కాపాడుకోవడానికి యూరియా దొరకక అష్ట కష్టాలు పడ్డ రైతు , ఎంతో కొంత చేతికి వస్తుందన్న సమయంలో మొంతా తుఫాన్ రైతులను దుఃఖ సాగరంలో ముంచిందన్నారు .ఒకవైపు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతు నేడు ఏం చేయాలో తోచక ,దిక్కుతోచని స్థితిలో ఉన్నాడన్నారు .వెంటనే ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ అధికారులను గ్రామాల్లోకి తరలించాలని పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు .ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకొండ రాజమౌళి , అనుమాల రమేష్ , ఈ కార్యక్రమంలో రైతులు ఆకుతోట రవి ,మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి ,మార పాక స్వామి , పెండ్యాల ఏకాంబరం , కేశెట్టి రవి ,బొల్లెని సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక దీనికి తోడు రెండు రోజుల నుండి మొంథో తుఫానుతో పంటలు మొత్తం నేలవాలాయని మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న మొంథో తుఫానుతో పంటలు మునిగి నేలవాలిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మొంథో తుఫాను మూలంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరానికి 25వేలు అందివ్వాలన్నారు. తడిచిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. రైతులు చేతికి వచ్చే పంటలు నేలవాలడంతో దిగాలు చెందుతున్నారన్నారు. ఎలాంటి గ్రేడ్ లేకుండా టీసీఐ ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల సర్వేను పూర్తి స్థాయిలో చేసి నివేదికలు ప్రభుత్వానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు దొనపాటి జనార్ధన్‌రెడ్డి, గుండెకారి రంగారావు, తోటకూరి రాజు, మోడెం విద్యాసాగర్, భూంపెల్లి రజినీకర్‌రెడ్డి, అనుమాండ్ల సమ్మిరెడ్డి, సింగతి కార్తిక్, మోహన్‌రావు, గిన్నె భాస్కర్, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి రమేష్, శంకర్, తోటకూరి శ్రీనివాస్, గొల్లెన రాజయ్య, అక్కపెల్లి సాంబశివుడు, సొడారపు రవికుమార్, దండు రాజు, తోటకూరి మల్లేషం, గంగాడి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రొట్టె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ ఆర్టిసి

### తుఫాన్ లో చిక్కుకున్న ప్రయాణికులను కాపాడిన ఆర్టిసి సిబ్బంది

### ఆర్టీసీ అధికారులకు ప్రయాణికుల జేజేలు

*అక్టోబర్ 30,, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న తుఫాన్ లో చిక్కుకున్న ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు తమ సిబ్బంది ద్వారా కాపాడారు. బుధవారం డోర్నకల్లు రైల్వే స్టేషన్లో గోల్కొండ ఎక్స్ప్రెస్ ఆగిపోవడంతో రైల్వే అధికారుల విజ్ఞాపన మేరకు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను వెంటనే హుటాహుటిన ఆర్టీసీ సిబ్బంది ద్వారా డోర్నకల్ రైల్వే స్టేషన్ కు బస్సులను పంపి తుఫాన్ లో చిక్కుకున్న ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల ద్వారా ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ తదితర ప్రాంతాలకు చేర్చడం జరిగింది. అంతేకాక హనుమకొండ బస్టాండ్ నుండి ప్రత్యేకంగా వివిధ రూట్లో 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలైన ఖమ్మం, హైదరాబాద్, ములుగు, ఏటూర్ నాగారం, పాలకుర్తి, జనగాం ఇంకా అనేక ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి సుమారు 10 వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చడం జరిగింది. హనుమకొండ బస్టాండ్ పూర్తిగా నీటితో మునిగిపోవడంతో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో బస్టాండ్ నుండి ప్రయాణికులను వారి వారి ప్రాంతాలకు చేర్చడానికి తీవ్రంగా కృషి చేశారు. బుధవారం సాయంత్రం అనేక ప్రాంతాలకు బస్సులను వేసి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా



ప్రయాణికులను తమ గమ్యస్థానం చేర్చడంతో శభాష్ ఆర్టిసి అంటూ ప్రయాణికులు జేజేలు పలికారు. అంతేకాక హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశాలతో హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ బుధవారం రాత్రి 10:30 నిమిషాల ప్రాంతంలో హనుమకొండలో ప్రగతి నగర్ ఫేస్ టు లో నీటిలో చిక్కుకున్న మూగ, చెవి (డీఫ్ అండ్ డంబ్) పిల్లలను ఆర్టీసీ బృందం ఆర్టిసి బస్సుల ద్వారా హనుమకొండలోని కలెక్టర్ ఏర్పాటుచేసిన వివిధ ఫంక్షన్ హాళ్లలో వారిని క్షేమంగా చేరడం జరిగింది. ఎన్ఐటి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర భజరధుల రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులను, మరియు వరంగల్ , ఖమ్మం రోడ్ లలో ఉన్న నీట మునిగిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులను ఏడు బస్సులలో సురక్షి త ప్రాంతాలకు హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సిబ్బంది కలెక్టర్ ఏర్పాటుచేసిన వివిధ ప్రాంతాలకు తరలించారు. వరదల్లో సైతం స్నేహభావంతో ఆర్టీసీ బస్సుల ద్వారా విద్యార్థులను సురక్షి తంగా తరలించి అనేకమంది ప్రాణాలను కాపాడిన ఆర్టీసీ సిబ్బంది పలువురి మన్నలను పొందారు. ఈ సందర్భంగా సురక్షి త ప్రాంతాలకు తరలించబడ్డ ప్రజలు విద్యార్థులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమను సురక్షి త ప్రాంతాలకు తరలించి ప్రాణాలను కాపాడినందుకు శభాష్ ఆర్టిసి అంటూ ఆర్టీసీ సిబ్బందిని ప్రత్యేకంగా కొనియాడారు.

## 62వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పర్యటన

*అక్టోబర్ 30 కాజీపేట మండల్(ప్రభాతవార్త)*

కురిసిన భారీ వర్షం కారణంగా కాజీపేట పరిధిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి.డివిజన్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్నఇబ్బందులను స్వయంగా వెళ్లి పరిశీలించిన,జక్కుల.రవీందర్ యాదవ్ పలు కాలనీలు సందర్శించారు,ఎస్సీ కాలనీరహమత్ నగర్,పెద్దమ్మ హిల్స్ కాలనీ,మంతుర్తి ఐలయ్య కాలనీ,పోచమ్మ గుట్ట,విష్ణుపురిప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.వెంటనే మున్సిపాలిటీ సిబ్బందితో కలసి డ్రైనేజ్ క్లీనింగ్, శానిటైజేషన్ పనులు చేయించారు. వారి వెంట డివిజన్ పరిధికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఐఈఈఈలో సదస్సు

*ఐనవోలు(ప్రభాతవార్త)*




—గ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఐఈఈఈలో ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తా క్ అధ్యక్షతన గురువారం ఇంట ర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెం ట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రికల్ ఎల క్ట్రానిక్స్,కంప్యూటింగ్ టెక్నా లజీ సదస్సు మొదటి రోజు ప్రారంభించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా శ్రీలిన్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో నందెపు అఖిల్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి సద స్సులు నిర్వహించడం వల్ల ప్ర స్తుతం సాఫ్టేర్, విద్యారంగం లో ఏఐ యొక్క ప్రాముఖ్యత ఆవిష్కరణలు ఏ విధంగా ఉ పయోగపడతాయో తెలిపా రు.సదస్సులో ఎంపికైన 256 ఆవిష్కరణలు,ప్రదర్శన 33 ఆన్లై న్ 3 ఆఫ్లైన్ వేదికల మీద నిర్వహించినట్లు సదస్సు ని ర్వాహకులు ప్రిన్సిపల్ తెలిపా రు.ఈ సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ కె.షర్మిల, ప్రొఫెసర్ పి. మహిపాల్ రెడ్డి,ప్రొఫెసర్ రేఖా గంగుల,ప్రొఫెసర్ వి.మనోహర్, ప్రొఫెసర్ శ్రీనివాస్ కళ్యాణపు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నీటిలో చిక్కుకున్న ట్రై సిటీ

### నిలిచిన రవాణా వ్యవస్థంభించిన జనజీవన స్రవంతి

*అక్టోబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:వరంగల్ హనుమకొండ ను అనుసంధానం చేసే హంటర్ రోడ్డు లో బొంది వాగు ఉప్పొంగడంతో ఎక్కడికి అక్కడ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా హనుమకొండ వరంగల్ ఖమ్మం ప్రాంతాలకు వెళ్లే బస్సులను భట్టుపల్లి, నాయుడు పంపు మీదుగా తరలించారు. ములుగు రోడ్డు వద్ద నాలా ఉధృతంగా ప్రవహించడంతో వరంగల్ హనుమకొండకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సంతోషిమాత కాలనీ ,డీకే నగర్, ఎన్ఎన్ నగర్ ,మైసయ్య నగర్, సమ్మయ్య నగర్, పెద్దమ్మ గడ్డ సంతోషిమాత కాలనీ, సాయి గణేష్ కాలనీలో ఇళ్లలోకి వరద నీరు ప్రవహించడంతో ఆ ప్రాంత కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. ముంపు ప్రాంతాలవాసులను పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు



డిజాస్టర్ సిబ్బంది తరలించారు. ప్రత్యేకంగా వరంగల్ హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్ లు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నీటిలో చిక్కున ప్రజలను కాపాటలో తమ సిబ్బందిని పురమాయించి మైదాన ప్రాంతాల లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించారు.

## నయిమ్ నగర్ నాలా ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*..ప్రభాతవార్త సుబేదారి:*

మొంథా తుఫాన్ ప్రభావంతో నయిమ్ నగర నాలా ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఉన్న నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు గురువారం ప్రాంతాన్ని సందర్శించారు. నాల పరివాహక ప్రాంతంలో ఉన్న పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నగరంలో గతంలో భారీ వర్షాల కారణంగా జరిగిన ఘటనలు ఈసారి పునరావృతం కాకుండా కొంత మేర చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షి ంచాల్సిందిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు.

## అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ముందస్తు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వరి కోతల సమయం కావడంతో తుఫాను ప్రభావము రైతులకు ఆవేదన కలిగిస్తుందన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలి అన్నారు.అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు .ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు.అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షి ంచాలి.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి సూచించారు.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలని,వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలి.ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉండేలా చూడాలన్నారు. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి .ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ , జిల్లా ఎస్పీ నరసింహ , రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతా రామారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరపాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని ఇంకా పంట మీద ఎంత ధాన్యం ఉందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా ఏమైనా తడిసిందా, తడవకుండా టార్పాలిన్ లు కప్పుకోవాలని రైతులకు సూచించారు. పంట మీద ఉన్న వరి కూడా కొంచెం ఆరిన తర్వాత కోత కోయాలని తెలిపారు. కేంద్రంలో ఉన్న ధాన్యమును ఎంత మేరకు తేమశాతం ఉందని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బుధవారం కురిసిన భారీ వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరపాలని అన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి లారీలకు లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని, ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏపీఎం మీనా పెద్దలు ఉన్నారు.